Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder ; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 9-1-1945 No, 231

311225

పూచీ యివ్వబడు
ఉత్తమ తరగతి వజ్రములు
కనీసపు ధరలు
బాపాలాల్ & కంపెనీ (కాటతము) 1910
(సరాసరి దిగుమతి చేయువారు)
రతన్ బజారు, మద్రాసు.

స్ట్రాస్‌బోర్గ్‌ను ఖాళీచేశారా

ఆల్సేస్‌లో జర్మన్ ఆక్రమితప్రాంత విస్తీర్ణంతగ్గింది

లండను, జనవరి 7 : జర్మనీ నరిహద్దులోని హార్డ్ అరణ్యం ద్వారా ఆల్సేస్ మండలంలోకి చొచ్చుకువచ్చిన జర్మనుసేనలు తీవ్రమైన ముట్టడులను సాగిస్తున్నవనీ. అయితే, శత్రుసేనలు ఆల్సేస్‌లో ఆక్రమించిన భూభాగ విస్తీర్ణం క్రమేపీ తగ్గిపోతున్నదనీ అమెరికను సప్తమసైన్యంతో వున్న రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

వింగెన్ పట్టణంలో 500 మంది జర్మను సైనికులు మిత్రచక్రబంధంలో చిక్కుపడిపోయారు. వీరిపై మిత్రసేనలు ఈ ఉదయం ముట్టడి ప్రారంభించేసరికి, జర్మనులు చీరాటిమరుగున పారిపోయారు. వింగెన్ పట్టణం సావిర్నీకి ఉత్తరంగా 12 మైళ్లలో వున్నది. పారిపోతూ జర్మనుసేనలు అమెరికను శ్రేణులలో జొరబడగా వారికీ, మిత్రసేనలకూ మధ్య చిన్న సంఘర్షణ జరిగింది.

ఆల్సేస్ మైదానంలో ఫ్రెంచి ప్రథమ సైన్య స్థానాలు కోల్మార్‌కు ఉత్తరంగా వున్న న్యూకర్క్‌నుంచి ఉపసంహరింపబడినవి. శత్రుటాంకు, విమానదళాల విజృంభణే ఈ ఉపసంహరణకు కారణం.

ఆర్డిన్స్ ప్రాంతంలో అమెరికను కవచదళాలు ఓడిక్ పట్టణంనుంచి వీస్లామ్ - లరోచీ పట్టణాల రస్తాను నరికివేయడానికి పురోగమించినవని మాంట్‌గోమెరీ కార్యాలయంలోని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

లరోచీ-వీస్లామ్ రహదారిని అమెరికన్ తృతీయసైన్యం మూడుచోట్ల నరికివేసింది. ఈ రహదారిని కలిసే ఇతర రస్తాలకోసం ప్రస్తుతం తీవ్రయుద్ధం జరుగుతున్నది.

దీన్నిబట్టి మిత్రబలాలు దాదాపు రెండు మైళ్లు పురోగమించినవని ఊహించవలసి వస్తున్నది. ప్రథమసైన్యం రెండియో, లా ఫెలయిసీ, డీవాలేవ్ పట్టణాలను పట్టుకున్నది. తూర్పుదిశన స్టాల్‌లాట్‌కు దక్షిణంగా వున్న లాన్‌బ్లాన్ నదిని దాటిపోయినవి. విమానాలలో దించబడిన 82 వ అమెరికన్ వైరికదళం మూడు మైళ్లు పురోగమించి గ్రాండ్ స్టార్టు, సాల్మన్‌టోల వద్ద వున్న కొండ అంచును చేరినవి. ఇది స్టాల్‌లాట్‌కు నైరుతిదిశన వున్నది. అమెరికన్ ద్వితీయ కవచదళం వీర్లీ మాంట్ పరిసరాలకు చేరింది.

సుర్వాహ పట్టణానికి దక్షిణంగా బ్రిటిషుసేనలు మరొక 1000 గజాలు ముందుకు పోయినవి. మాస్‌నది దక్షిణపు ఒడ్డున వున్న కాపెల్ వీపీర్ అనే స్థానంనుంచి జర్మనులను అక్కడి పోలీస్‌సేనలు తరిమివేసినవి.

జనరల్ పాటన్ సేనలు బాస్టోన్‌కు పశ్చిమంగా 6 మైళ్లదూరం పురోగమించినవి. బాస్టోన్-మార్చి దహదారిపైవున్న ఫ్లామీర్జికి అరమైలు దూరంలో అమెరికనులు వున్నారన్నమాట.

రైన్‌కు పశ్చిమంగా...

ప్లాస్‌బర్గుకు 7 మైళ్లు వుత్తరంగా వున్న జర్మను మోటారుదళాలపై అమెరికను విమానాలు దాడులు జరిపిన వని 'సుప్రీమ్' కార్యాలయంలోని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. దీన్నిబట్టి జర్మనులు రైనునది పడమటి ఒడ్డున తమ స్థావరాన్ని బాగా బలపరచుకోవడమే కాక, విస్తరింపజేసుకున్నారని కూడా వ్యక్తమవుతున్నది.

రైన్‌నదిని దాటివచ్చిన జర్మన్ సేనలకు సహాయంగా నాజీసేనానులు అదనపు బలాలను పంపారు. రైన్‌నది ఒడ్డున మిత్రస్థావరం పొడవు ఇంచుమించు 6 మైళ్లు వుంటుంది. స్థావరంలో జర్మన్ బలాలు ఎంతదూరం విస్తరించిందీ వివరాలు తెలియడంలేదు. రాత్రికి రాత్రే జర్మనులు కనీసం ఐదుటాంకులను నదిపైగా తెచ్చివుంటారు.

ప్రమాదం హెచ్చుతున్నది కాబట్టి స్ట్రాస్‌బర్గునుంచి ప్రజలు ఖాళీచేశారని నమ్మదగిన ఆనధికారవార్తలు తెలియజేస్తున్నవి. ఐతే ఈ వార్తలు 'సుప్రీమ్' కార్యాలయంలో ధ్రువపడడంలేదు.

రైన్‌నదికి పశ్చిమంగావున్న శత్రుసేనల అగ్రస్థానమైన న్యూస్ పట్టణంపై మిత్రవి

2 వ పేజీ చూడుడు

గ్రీసు కొత్త ప్రభుత్వం

బ్రిటిష్ కార్మికపక్షంలోని ఎడమపక్షవారి విమర్శ

లండను, జనవరి 7 : జనవరి 16 న పార్లమెంటు సమావేశం మళ్లీ ప్రారంభమౌతుంది. ప్రారంభంలోనే గ్రీసు విషయమై కోలాహలమైన చర్చ జరగవచ్చునని రాజకీయ వర్గాలలో భావిస్తున్నారు. గ్రీసులో ఏర్పడిన కొత్త ప్రభుత్వాన్ని కార్మికపక్షంలో ఎడమపక్షానికి చెందినవారు విమర్శిస్తారని తెలుస్తోంది. ఆ ప్రభుత్వం, కేవలం జనరల్ప్లాస్టిరాస్ నియంతృత్వమేనని వారు అంటున్నారు. ప్రభుత్వ ప్రత్యుత్తరంలో గడ జరిగిన చర్చల సందర్భంలో ఇచ్చిన దాని మాదిరిగానే ఉంటుం దనుకుంటున్నారు చర్చిల్ ప్రభుత్వ విధానాన్ని గట్టిగా సమర్థిస్తాడని అనుకోవచ్చు. మొత్తమీద ఈ చర్చ, బ్రిటిషుప్రజలను గ్రీసు సమస్య ఎంత వేధిస్తున్నదో, వారు ఆ విషయమై ఎంత గందరగోళం పడుతున్నారో చాటుతుంది.

అడవాళ్ళను విదేశాలకు పంపడం

దీనికితోడు, సైనికశాఖలో పనిచేస్తున్న ఆడవాళ్ళను విదేశాలకు పంపే విషయమై కూడా కార్మికపక్షంలో ఎడమపక్షానికి చెందినవారు చర్చలో పాల్గొంటారని తెలుస్తోంది. క్రిస్మస్ సెలవులకుముందు ఈవిషయమై పార్లమెంటులో తగాదా వచ్చింది. ఈ ఉద్దేశానికి వ్యతిరేకంగా విదేశాలకు పంపేందుకుగాను ఆడవాళ్లను సైన్యంలోకి నిర్బంధంగా చేర్చుకున్నది ఒక్క బ్రిటనేనని మరేదేశమూ చేర్చనంతమంది ఆడవాళ్లను బ్రిటన్ సైన్యంలో కీర్చిందరీ వాడిస్తారట.

చికాగో వైమానిక సమావేశం

చికాగోలో జరిగిన వైమానిక సమావేశంవిషయమైకూడా రంజైన చర్చజరిగే అవకాశం ఉంది. ఐతే ఆ చర్చ జరిగేందుకు తగిన పరిస్థితిని కల్పించడం ఎడమపక్షానికి చెందినవారిచేతుల్లోనే ఉంది. ఆ సమావేశంలో బ్రిటిషు ప్రతినిధులు న్యూజీలాండ్ ప్రతినిధుల ప్రతిపాదనలను బలపరచవలసిందని కొందరి అభిప్రాయం.

ఏథెన్స్, జనవరి 7 : ఏథెన్స్, పైరేస్ ప్రాంతాలనుంచి ఈబాసును వెళ్ళగొట్టడం సాఫీగా జరుగుతోంది. ప్రతిఘటన ఏమీ లేదు. బ్రిటిషు బలగాలు ఏథెన్స్‌కు ఈశాన్యాన, వాయవ్యానవుండి, 10, 15 మైళ్లల్లో ఉన్న కాపిస్థియా, ఎబూసిస్ అనుచోట్లకు చేరుకున్నాయి. ఈ సందర్భాలలో మాత్రం ప్రతిఘటన అల్పంగా ఉంది. కొద్దిమంది ఖయిదీలుగా పట్టుపడ్డారు. మిగతాచోట్ల పరిస్థితి గోలగా మార్చలేదు.

ఈలాస్‌వారు పట్టుకున్న హామీఖైదీలు

ఈలాస్‌వారు పట్టుకున్న హామీఖయిదీలసంఖ్య కనీసం 4 వేలన్నా వుంటుందని రెడ్‌క్రాస్ సంఘంవారి అంచనా. రీజెంటు లెక్కప్రకారం, ఈ సంఖ్య 8 వేలకు మించింది. గ్రీసుప్రజలకని రెడ్‌క్రాస్ సంఘంవారు పంపిన ఆహారపదార్థాలలో సగానికి పైగా ఈలాస్‌వారు తీసుకున్నారని ఒక అధికార ప్రకటనవల్ల తెలుస్తోంది. వాళ్ళు ఆ పదార్థాలను తమ సైనికులకు ఉపయోగించుకుంటున్నారట.

లుబ్లిన్‌లోని తాత్కాలిక ప్రభుత్వం

ప్రావ్డాపత్రిక సమర్థన

మాస్కో, జనవరి 7: ప్రావ్డాపత్రిక ఇలా సంపాదకీయవ్యాసం వ్రాసిందని మాస్కోనుంచి అందిన వార్త తెలిపింది. "లుబ్లిన్ తాత్కాలిక పోలిషుప్రభుత్వ ఆదేశానుసారం పోలండుప్రజలు ప్రజారాజ్యాల పక్షాన ఏకశత్రువుతో పోరాడుతున్నారు. కనుక అలాటి ప్రజారాజ్యాల అన్నిటిమన్ననలను లుబ్లిన్ ప్రభుత్వం అపేక్షించటం విధాయకమే అవుతుంది. రష్యా ఈ ప్రభుత్వాన్ని పరిగణించి గౌరవించటం ఎంతో సహజంగానూ న్యాయంగానూ ఉంది. ప్రజారాజ్యమైన పోలండుతో సఖ్యంగా ఉండి సఖ్యతను పెంపొందించుకోవాలని రష్యా తలచుకొంది. ఇప్పుడు అందుకు అనుగుణంగానే చేసిఉంది.

ఇప్పుడు తాత్కాలిక ప్రభుత్వంగా మారిన పోలిషు విమోచకసంఘం మొదట వీర్వడ్డప్పుడుకన్నా లెన్నో ఉన్నా ప్రజలు అభిమానించారు. అసంఘం తెలివిగా ప్రవర్తించి బలపడింది. భూమి భూమండలనుంచి పోలాలు లాగ్కొని పోలాలులేని రైతులకూ, సరిగ్గా పొలంలేని రైతులకు పంచవలసినవి అలానే ఉండగా ఈప్రభుత్వం ఆపని కొనసాగించింది. ఇకనుంచీ ఈ ప్రభుత్వానికి ప్రజాజాహుళ్యమే బాసటగా ఉంటుంది. ఇలా మార్చకపోయినట్లయితే మళ్లీ పైపైతెగలవారితో ప్రభుత్వంనిండి హిట్లరు అనుకూలురు ప్రజల నెత్తెక్కి తొక్కేవారు.

ఇస్లాం ఆదర్శాలు

అన్యోన్యత అవసరం

సరోజినీదేవి ఉపదేశం

కలకత్తా, జనవరి 7: ఇస్లాంమత ఆదర్శాలనుగురించి శ్రీమతి సరోజినీదేవిగారు ఇవ్వాళ ముస్లిం ఇన్‌స్టిట్యూట్ హాలులో ఉపన్యసించారు. సర్ హసన్ సుహ్రావర్దీ గారు సభాధ్యక్షులుగా ఉన్నారు.

రోజులో కొత్త హృదయాన్ని నవనవీయం చేయాలని కోరుకుంటున్నాము. ఒకరి నొకరం గౌరవించుకుంటూ, ఒకరిహక్కుల నొకరం అడ్డుస్తూ మనం కొంత ఇచ్చిపుచ్చుకొని పరస్పరమూ సరిపుచ్చుకోవాలి. ఇదే మనకి దృష్టాంతమై ఉండాలి. భారతీయులమే గ్రీసనుకున్నా లేక ముస్లిములు మనకున్నా మనం చెల్లించవలసిన పూచీ లేవో తెలుసుకోవాలి. భేదపడినంతమాత్రాన కేటాయింపు కాకూడదు. ఓర్మితో ఒకరి ఉద్దేశాలు ఒకరం గ్రహించుకొని నచ్చజెప్పుకున్నందువల్ల బక్కట్టూ, ఐక్యతి సాధించగలంగాని ఘర్షణ పడినందువల్ల కాదని సరోజినీదేవి చెప్పింది. ఖురాన్నీ ఎంతో గొప్ప ధర్మశాసనం. స్వాతంత్ర్య స్వేచ్ఛల కిది ఉద్దీపక గ్రంథరాజు. నీతిబోధకేమి, సదాచార ఉపదేశమునకేమి ఇంత సంక్షేపంగా, ఇంత శక్తివంతంగా టీకాతాత్పర్యాలు అక్కర్లేకుండానే అవగాహన అయే గ్రంథం మరొకటి లభించలేదని సరోజినీదేవి వ్రాకొచ్చింది.

మనుష్యులందరూ అన్నదమ్ములవలె వారనే ప్రపత్తి ఇస్లాం కల్లనే కలిగింది. అఖండమైన ధర్మం నిబద్ధమైంది. ఆస్తి హక్కులుంటేనేగదా ఎవరికైనా ఆత్మాభిమానం, స్వావలంబన అలవడేది. అలాటి ఆస్తి హక్కులిచ్చి అడవారికి ఆర్థికంగా స్థాయి కూర్చింది ఇస్లాం. అంతేకాదు. ఇస్లాం వల్ల లోకానికి అంకగణితం, ప్రకృతి విజ్ఞానం, గణితశాస్త్రం లభించినవి. వేదాంతము ధ్యానయోగము అతిశయించి ఉన్న భారతదేశానికి కొంత దిద్దుబాటుగా ఇస్లాం తత్త్వశాస్త్రం వచ్చినది.

ఇస్లాం ఆదర్శంలో తాఖత్ ఉంది. కాని ముస్లిములు అందుకు విధేయులుగా లేరు కనుకనే చరుపులో చెనకపడ్డారు. ఆర్థికంగానూ పైకి రాలేదని సరోజినీదేవిగారన్నారు.

భారతదేశంలో మనిషీ మనిషీ బుజబుజం రాచుకుంటూ పనిచేయాలి. ఒకే బండ పద్ధతిని పనిచేసి లాభంలేదు. వైవిధ్యమనేది మనుష్యుల నిస్సు ఆ వైవిధ్యంలో కలిసి మెలగాలి ఈ ఘర్షణం, తగాదాలు అన్నీ కొనికం ముక్కల వంటివి పీటిమీద రాజకీయ జీవులు ఏవో సూచనలు వ్రాస్తూ ఉంటారు. ఏవో సిద్ధాంతాలు తేలుస్తూ ఉంటారు. రాజ్యాధికారమనే బంగారు లేడిని మన మందరం వెంటాడుకున్నాం. ప్రజలందరికీ అన్నిరకాలవారికీ అన్యోన్యంతోడ్పడాలనే బుద్ధిలేకపోతే ఈ రాజ్యాధికారం రిత్త అనీ, చెరుపనీకూడా మన గ్రహములో మనం పడ్డి మరచిపోయాం అని సరోజినీదేవి చెప్పినవోత్థానమూ, సరోద్ధారమూ అవసరమన్నది.

సరోజినీదేవిగారి మాటలు మనసుకు పట్టించుకొని అందరూ మననం చేయవలసిందని సుహ్రావర్దీగారు చెప్పారు.

బుడాపెస్ట్ : నాజీ విజృంభణ

సోవియట్ సేనల వెనుకంజ

మాస్కో, జనవరి 7: రష్యన్ సేనలు ఎజెర్గామ్ పట్టణంనుంచి ఖాళీచేసినవని ఈనాటి సోవియెట్ ప్రకటన తెలియజేస్తున్నది.

ఈ పట్టణం డాన్యూబ్‌నది ఒడ్డున బుడాపెస్టుకు వాయవ్యంగా 20 మైళ్ల దూరంలో వున్నది.

ఈ రష్యన్ ప్రకటనలోవున్న ఇతర విశేషాలు ఇవి: "జనవరి 7-వ తేదీన బుడాపెస్టునుంచి శత్రుసేనలను తరిమివేయడానికి రష్యన్ బలాలు హోరాహోరీగా పోరాడినవి. ఈ సంఘర్షణలలో 116 భవనాలు రష్యనుల వశమైనవి. బుడాపెస్టుకు వాయవ్యంగా, పశ్చిమంగా జర్మనులు బలీయమైన సేనలతో రాజధానిపై ముట్టడిని భేదించాలని ప్రయత్నించారు. తీవ్రయుద్ధం జరిగినతర్వాత రష్యనులు ఎజెర్గామ్ పట్టణాన్ని ఖాళీచేయవలసివచ్చింది"

మాస్కోలోని రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

బుడాపెస్టుపై రష్యన్ ముట్టడిని భేదించడానికి రెండుపాయలగా వస్తున్న జర్మన్ సేనలు రాజధానికి 18 మైళ్లు పశ్చిమంగా వున్న బక్‌స్కి రైల్వే జంక్షనువద్ద కలుసుకున్నవి. జర్మనులు సర్వబలసంపదతో శరవేగంతో బ్రహ్మాండంగా నగరంపైకి విజృంభిస్తున్నారు. కాల్బల, టాంకుదళాలను విచ్చలవిడిగా ప్రయోగిస్తున్నారు. ఈ అదనపు దళాలన్నీ ఆస్ట్రియారక్షణకై ఉద్దేశింపబడినవి."

'రెడ్‌స్టార్' పత్రిక ఇలా వ్యాఖ్యానించింది: "హంగరీయుద్ధం ఈ మహాసంగ్రామంలో బ్రహ్మాండమైన సంఘటన."

ఇక 24 గంటలలోనే ఈయుద్ధం మిన్నుముట్టి సాగబోతున్నది. అందుకు రష్యను బలాలు సంసిద్ధపడుతున్నట్లు సూచనలు కనిపిస్తున్నవి.

జర్మనులు విపరీతమైన నష్టాలు భరిస్తున్నారేగాని, తమ లక్ష్యాన్ని సాధించలేకపోతున్నారు. ఒక్కొక్కసారి 60 జర్మను టాంకులు రష్యను స్థానాలపై కాల్బలు సాగిస్తున్నవి. ముందు టాంకులముట్టడి, తర్వాత కాల్బలదళాల కదలిక. ఇదీ శత్రు యుద్ధ విధానం. రష్యను విమాన, ఫిరంగి దళాలు సైతం విజృంభించి కాల్బలు జరుపుతున్నవి. రష్యనులు ఇంకా తమ రిజర్వు దళాలను యుద్ధరంగానికి తేలేదు. నగరంలో వీధివీధికీ దారుణమైన యుద్ధం ఫలితం ఇవమిత్థమని తేలకుండా సాగుతున్నది.

జర్మనీ ఆక్రమణ విషయమై సూచనలు

మిత్రరాజ్యాలన్నింటికీ భాగం ఉండాలి

లండను, జనవరి 7: జర్మనీ జేయరతుగా లొంగిపోయాక, మిత్రమండలి ఆదేశాన్ని సమంగా అదుపులో ఉంచుకోవాలని సూచిస్తూ వైకౌంట్ హించింగ్‌బ్రూక్ ఇవ్వాళటి "అబ్జర్వర్" పత్రికలో ఒక వ్యాసం వ్రాశాడు ఇతడు కామన్స్‌లో కన్సర్వేటివ్ పార్టీ సభ్యుడు. టోరీ సంస్కరణల సంఘంలోని ముఖ్యులలో ఒకడు.

ఇప్పుడు జర్మనీని ఆక్రమించుకొంటున్న బలగాలు వెనకడుగు వేయడానికి వీలు లేదనీ వారు ప్రత్యేక ప్రత్యేక రంగాలలో ఉంటానికి వీలులేదనీ అతని అభిప్రాయం. అట్లా ఉండేట్లయితే ప్రతిదోటా రాజకీయ సమస్యలు తలలెత్తుతాయట

'వైన్లాండ్‌లో రష్యన్లూ, సైలేషియాలో బ్రిటిషర్లూ, వియన్నాలో అమెరికన్లూ, బెర్లిన్లో ఫ్రెంచివారూ ఉండాలి జర్మనీలోనూ, ఆస్ట్రియాలోనూ గల కీలక స్థానాలలోనూ, పారిశ్రామిక కేంద్రాలన్నిటిలోనూ ఆయా ప్రదేశాల అవసరాన్నిబట్టి మిత్రమండలి బలగాలు అధికంగా ఉండాలి. ఏ ఒక్క మిత్రరాజ్యానికీ యెక్కడా 80 శాతాంశాలకంటే ప్రాతిపదికం ఉండరాదు అందరికీ సమమైన ఆధిపత్యం ఉండాలి.' అని అతడి అభిప్రాయం. జర్మనీని శిక్షించడం విషయంలో అది రాజకీయంగా న్యాయమైన శిక్షగా ఉండాలని అతడి ఉద్దేశం.

యుద్ధానంతరము జపాన్‌తో సంబంధాలు

పెసిఫిక్ రిలేషన్సు సభలో అభిప్రాయ భేదము

హాట్‌స్ప్రింగ్స్ (వర్జీనియా) జనవరి 7: 'యుద్ధానంతరముజపానుతో యెట్లు వ్యవహరింపవలెను?' అను సమస్యపై పెసిఫిక్ రిలేషన్సు అంతర్జాతీయ సభా ప్రతినిధులలో అభిప్రాయభేదము పొడకట్టినట్లు స్పష్టమగుచున్నది. జపాను ఆర్థికశక్తిని పూర్తిగా అణచివేసి, ఆ దేశము మరియొక యుద్ధములోనికి దిగజాలనట్లు చేయవలెనా? లేక దూరప్రాచ్య జాతులకూటమిలో జపానుప్రజలను అన్నిహక్కులు కల సభ్యులనుగా చేర్చుకొనవలెనా? అను విషయమై మూడురోజులనుండి చర్చలు జరుగుచుండెను. పెసిఫిక్ మహాసముద్రము నానుకొనియున్న పండ్రెండుజాతుల ప్రతినిధులు ఈ చర్చలలో పాల్గొనిరి. ఈ సమస్య విషయమై ప్రతినిధులలో తీవ్ర అభిప్రాయభేదము లేర్పడినవి.

జపాను సైనికశక్తిని, ఆర్థికశక్తిని సంపూర్ణముగా అణచివేయవలెనను సూచనను పాశ్చాత్యదేశముల ప్రవీణులు కొందరును, వారి అనుయాయులను అభినందించుచున్నారు. 1889 సం॥లో జపానుచక్రవర్తి ఆములుచేసిన రాజ్యాంగ విధానమును పూర్తిగా రద్దుచేయకుండ, హిరాహిటో చక్రవర్తిస్థానము నాక్రమించి మిత్రమండలి వారితో కలిసి పని చేయు ఒక కీజంటు నేర్పరుపవలెనని వారు చెప్పిరి. ఈకీజంటు పదవికి ప్రిన్సు చిచిబూ లేక ప్రిన్సు కోనాయ్‌గారలు తగినవారని వారు చెప్పిరి.

జపానువారికి నిర్ణయించు సంధి షరతులు 'ఎంతమాత్రమును కఠినముగా' నుండరాదని వైజాగ భారతదేశప్రజల నాయకత్వమున ప్రాచ్యదేశములవారు వాదించుచున్నారు. దూరప్రాచ్య ప్రజలందరితోను జపానువారిని ఆర్థికముగానూ, రాజకీయముగానూ, జైజ్ఞానికముగానూ సమానులుగా చూడవలెనని వారు పట్టుపట్టుచున్నారు.

మిల్లుల మూసివేత

అహ్మదాబాదు, జనవరి 7: బొంగ్ కొరవడినందున పదోతేదీ లగాయతు 13 తేదీ వరకు బాలసరోజుల హాటు మిల్లులు మూసివెట్టాలని ఇక్కడి మిల్లు యజమానుల సంఘంవారు నిశ్చయించినారు.

భారత ప్రతిష్టంభనము

బ్రిటిషు ప్రభుత్వంవారే కారణభూతులు

లండనులో ఎస్. ఏ. డాంగే ప్రకటన

లండను, జనవరి 1: ప్రస్తుత భారత ప్రతిష్టంభనమునకును, జపానుయుద్ధములో భారతట్రేడ్ యూనియనులయొక్కయు, కర్షకుల యొక్కయు సంపూర్ణ సహకారము, సహాయము పొందజాలనందుకును కారణము బ్రిటిషు ప్రభుత్వమువారే యని లండను కాక్‌స్టనుహాలులో జరిగిన భారత విద్యార్థుల మహాసభలో నుపన్యసించుచు అ. భా. ట్రేడ్ యూనియను కాంగ్రెసు అధ్యక్షులగు ఎస్. ఏ. డాంగుగారు చెప్పిరి.

డా॥ కె. ఎస్. మెల్వాంకరుగారు ఆర్థిక సమస్యలనుగూర్చి వివరించుచు భారతదేశములో క్షామము, దారిద్ర్యము తాండవించుచున్నందుకును, కూలికుక్కవగా నున్నందుకును కారణము అధికారులేనని చెప్పిరి. భారతదేశముయొక్క పారిశ్రామిక, ఆర్థికసంపత్తి నంతటిని ప్రభుత్వమువారు సమీకరింపజాలనందుకు కారణములు రాజ్యాంగప్రతిష్టంభనము, విదేశీయ పరిపాలకుల యెడల ప్రజల అవిశ్వాసము అని వారు చెప్పిరి. (ఆ. ప్రె.)

సఖ్యసంఘంలో ఇద్దరు కొత్త సభ్యులు

మద్రాసు పాతమేయరు జె శివమణ్ముఖంపిళ్ళై, కలకత్తా పాతమేయరు హేమచంద్రనస్కరుగార్లు ఉభయులూ శాసనసభ్యులు, నిమ్నజాతులవారు సఖ్యసంఘంలో చేరనంగీకరించిరి. మరొకక్కరిని కూడా చేర్చుతారట. అయితే మొత్తం 80 మంది సభ్యులుంటారు.

బుథీడాంగ్ ప్రాంతంలో

భూజల యుద్ధచర్యలు

ఆ. ఆ. సై. కార్యాలయం, జనవరి 8 బుథీడాంగ్ రంగంలో ముట్టమొదటిసారి నేలమీదుగానూ, నీటిమీదుగానూ జరిగే చర్యలు ప్రారంభమైనాయి. వివిధ రకాలైన సముద్రప్రయాణ సాధనాలపై 500పైచిలుకు పశ్చిమాఫ్రికా బలగాకల పాంజన్ నదిమీద రహస్యంగా ప్రయాణించి ఆ రంగానికి చేరాయి.

బుథీడాంగ్‌కు ఆగ్నేయంగా 10 మైళ్లల్లో ఉన్న డోడాన్ అనే జపాన్ వారి బలీయ స్థానంపై నిన్న మిత్రమండలివారు భూమిమీదుగానూ, ఆకాశంలోనుంచీ దాడి జరిపారు. కాని ఫలితం లేకపోయింది.

రాత్రి బాగా పొద్దుపోయాక ప్రత్యేకం దెబ్బతీయడానికి వచ్చిన సైన్యాలు నదిగట్లపై కూడి బురదలోంచి వెళ్లి బోట్లు యెక్కి గన్‌బిన్‌గా వాలునబడి వెళ్లిపోయాయి.

జపాన్‌వాళ్లు వీళ్లను గుర్తించి ఫిరంగులనూ, మరతుపాసులనూ పేల్చారు. కాని బోట్లు వెనక్కు చూడకుండా వెళ్లిపోయాయి. మిత్రసైనికుల ఉద్దేశమేమిటంటే ఆగ్నేయంగా వెళ్లి మన్మబాక్ చాంగ్ నుంచి జపాన్‌వాళ్లను పక్కకు తప్పాలనుదామని. జపాన్ వాళ్ళు తమ మామూలు తంత్రం ఉపయోగించి డేరాలేపుకొని లేచి చక్కాపోయారు.

అరబ్ రాజ్యాల కూడలి

కెయిరో, జనవరి 7: అక్టోబరు మాసంలో అలెగ్జాండ్రియాలో నిఖిల - అరబ్ మహాసభ జరిగినప్పుడు సభాధ్యక్షపదవిని గురించి ముసాయిదా ఒకటి తయారు చేశారు. అలేపియా రాజా ఇబిన్ సాద్ ఈ పత్రంమీద సంతకం చేస్తాడట. అలేపియా, యెమెన్ రాజ్యాలు నిఖిల అరబ్ సమాఖ్య అంటే యెడం యెడంగా ఉంటువచ్చినవి. కాని ఇప్పుడు యీ వార్తల్లో మళ్లీ ఉత్సాహం కలుగుతోంది. ఆపనిపని మొదలయే ముందు జరగవలసిన ఆనుపూర్వి చాలానే ఉంది.

కెయిరో, జనవరి 7: ఈజిప్ట్ ఇంగ్లండ్ ఒడంబడిక లేపు ప్రచురించవలసింది గురువారందాకా ఆపేశారు.

కెయిరో, జనవరి 7: ఈజిప్షుశాసనసభకు ఎన్నికలు కాబోతున్నవి. పోటీ లేకుండా ఇంతవరకు గెలుపు ఇలా ఉన్నది. లిబరల్స్ 16 సాదిస్టులు 15 స్వతంత్రులు 5 మత్రామ్ పక్షం 2 నేమన లిస్టులు.

గంటల పంచాంగం

తారణ సం॥ పుష్య బ॥ దశమి 1945 సం॥ జనవరి 9 మంగళవారం మం॥ ఉ॥ 10-18 విశా॥ రా॥ 1-49 వర్జ్యం లే॥ 5-52 మొ.

బ॥ ఏకాదశి జనవరి 10 బుధవారం బ॥ ఏ॥ 11-37 అనూ॥ రా॥ 6-28 వర్జ్యం శే॥ 7-47 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ పుష్య బ॥ దశమి

మంగళవారము

ఆదర్శము - ఆచరణ

"అన్యదేశములపై గాని, దేశీయుల ఆస్తి, హక్కులపై గాని మాకు ఎట్టి ఆశ లేదు.

ప్రజల అభిమతమునకు విరుద్ధముగ ఆయా ప్రాంతీయ సరిహద్దుల మార్పు జరుగకుండ చూచుట మా అభీష్టము.

తమకు ఇష్టమగు పరిపాలనా విధానమును నిర్ణయించుకొను ప్రజల హక్కును మేము గౌరవించెదము; బలప్రయోగ ఫలితముగ స్వేచ్ఛను, స్వపరిపాలనహక్కును కోల్పోయిన ప్రజలకు మరల నవి సమకూరునటుల చూచెదము."

ఈ ఉదాత్తభావములు, ఉన్నత లక్ష్యములు, ఇప్పటికి మూడున్నర సంవత్సరములక్రితము బ్రిటన్, అమెరికాదేశములతరఫున ప్రధాని చర్చిల్, అధ్యక్షులు రూజ్‌వెల్టు తమ అతివ్యాప్తమైన 'అట్లాంటిక్ ప్రణాళిక' యందు ప్రకటించి యుండిరి.

పరాధీన ప్రజలు నిస్సహాయులై, ప్రచండయుద్ధమునబడి ప్రపంచము మార్గాంతరము గానక పోనున్న సమయమున ఆశారేఖ వలె ఈ అట్లాంటిక్ ప్రణాళిక గోచరించెను. బ్రిటన్, అమెరికా ప్రతినిధుల ఈ సంయుక్త ప్రకటనను ప్రపంచమున కెరుకచేయుచు బ్రిటిష్ ఉపప్రధాని మేజరు అట్లీ అట్లాంటిక్ ప్రణాళికయందలి సూత్రములు జాతి మత వర్ణవివక్షత లేక ప్రపంచమందలి అన్నిప్రాంత ప్రజలకు వర్తించునని ప్రకటించుట వలన పీడితప్రజలు తమ 'విముక్తి' సమయము సమీపించెనని సంతసించిరి. కాని తమ పాలకుల నైజమును సంపూర్ణముగ నెరిగిన భారతీయులయందు మాత్రము ఈ ప్రకటన ఉత్సాహమును గాని, ఆశను గాని కలిగింప లేకపోయెను. ప్రణాళిక కర్తల ఋజువర్తనమును భారతీయులు శంకించుచునే యుండిరి. భారతీయుల భావన సరియైనదని, బ్రిటిషు ప్రధాని అట్లాంటిక్ సమావేశము నుండి మరలి వచ్చిన యనంతరము గావించిన ప్రసంగము ధ్రువపరచినది. తత్రాపి చర్చిల్ పార్లమెంట్ సమావేశములందును, ఇతర సభల యందును గావించిన ప్రసంగములు ఇందుల కేవిధముగను భిన్నముగ లేవు. 'బ్రిటిష్ సామ్రాజ్య విచ్ఛిత్తిని చూడ రాజుగారి ప్రధానామాత్యుని కాలేదు' అను చర్చిల్ ప్రకటన, భారతదేశములో బ్రిటిషు పరిపాలన అట్లాంటిక్ ప్రణాళిక నతి సరించి యున్నదను భారత మంత్రి ప్రకటన ఈ ప్రణాళిక నంగీకరియలను జరిపినవి

కాని అమెరికా అధ్యక్షులు గత సంవత్సరము అట్లాంటిక్ ప్రణాళిక నజీవముగనే యున్నదనియు, ఎవరు ఏ విధముగ వివరించినను, వ్యాఖ్యానించినను, దాని సూత్రములు ఎట్టి వివక్షత విచక్షణగాని లేక అన్ని ప్రాంతములకు అన్వయించు నని స్పష్టీకరించిరి. రూజ్‌వెల్టు ప్రసంగమునందలి ఈ భాగము భారత దేశ పత్రికలయందు ప్రకటితము కాలేదు. ఇందుపై కొంత సంచలనము కలిగెను. తుదకీ విషయము భారతీయుల కెరుకయైనది. భారతీయులు మాత్రము ప్రణాళిక సజీవముగ నున్నదని గాని, ఇందలి సూత్రములు తమ దేశమునకు గూడ వర్తింపచేయబడు నని గాని ఎన్నడు విశ్వసింపలేదు. ఇక ముందును విశ్వసింపరు.

అయితే ఇది ఇలా ఉండగా, అట్లాంటిక్ ప్రణాళిక కేవలము చిత్తుకాగితములపై వ్రాయబడెననియు, ఆ పత్రముపై ఎవ్వరును సంతకములు చేయలేదనియు, గత మాసము 19 వ॥ తేదీన రూజ్‌వెల్ట్ ప్రకటించి యుండెను. తుదకు సాఫు ప్రతి తయారై సంతకముల చేయవలసిన సమయము వచ్చునరికి సిరాలేక పోయెనని కూడా తెలియవచ్చెను. అట్టితరి అట్లాంటిక్ ప్రణాళిక ఏ తరగతికి చెందునో తెలియవచ్చుట లేదు.

ఆదర్శముల ప్రకటనలకును, వైనికచర్యలకును ఎట్టి పోలికగాని, సంబంధము గాని ఉన్నటుల తోచదు. గత మాసము రూజ్‌వెల్టు ప్రకటన అనంతరము అమెరికన్ పత్రికలు, వెనుక అమెరికా ప్రభుత్వసహాయ కార్యదర్శిగ పని చేసి యుండిన సమ్నర్ వెల్స్ ప్రభృతులు అట్లాంటిక్ ప్రణాళిక మృతపత్రము కాదనియు, ఆ పత్రమును శీఘ్రముగ అమలు జరుపవలసియున్న దనియు ప్రకటించుచున్నారు. కాని పశ్చిమ ముసు ఇటలీ, గ్రీస్, పోలెండ్, తూర్పున చైనా, బర్మా, ఇండియా మున్నగు దేశములందు మిత్రరాజ్యములు అనుసరించుచున్న పథకము, అమలు జరుపుచున్న విధానము, అట్లాంటిక్ ప్రణాళిక 'ప్రేతపత్రము' గాదని ఋజువు చేయుట లేదు. అందువలననె కావచ్చు సమ్నర్ వెల్స్ అమెరికా ప్రజల కీవిధముగ హెచ్చరిక చేయుచున్నారు:

శాంతిస్థాపనలో అట్లాంటిక్ ప్రణాళిక ప్రకారం నడుస్తారా లేదా. ఇప్పుడు అమలులో ఉందా లేదా. అనే సందేహం అమెరికాదేశస్థులెవ్వరికీ ఉండనవసరంలేదు. వారు త్వరలో ఈ సూత్రాల నమలుపరచటానికి చర్యగైకొంటేనే తప్ప మిత్రరాజ్యాల ఆదర్శాల సాగవనేభయం ఉండటం న్యాయమైనదే.

కాని భావి ప్రపంచవ్యవస్థను నిర్ణయింపనున్న మిత్రనాయకులు ప్రజాభిమతము నకు ప్రజాశక్తికి తలొగ్గెదరో లేక అలక్ష్యము చేసి, ఆధునిక ప్రపంచమును ప్రాచీన ప్రభుత్వపద్ధతులచే పాలింతురో చూడవలసియున్నది. బ్రిటిష్ ప్రజలు తమ ప్రభువు నుండి 'మాగ్నాకార్టు'ను సాధించి, తమ శక్తిచే అమలు జరిపి, ఫలితముల ననుభవింప కలిగిరి. కాని, చరిత్రయందు ఇట్టిప్రణాళికల ద్వారా, గంభీర ప్రకటనలద్వారా ప్రజలు స్వాతంత్ర్యమును బొందిన దృష్టాంతములు బహుకొద్ది.

చైనా ఆర్థిక వ్యవహారం

మంత్రి వివరణ

చుంకింగు జనవరి 7: ఇక్కడ సభకులధరలు పెరగకుండా అదుపుచేయాలి, నాణాల చెలామణీ కుదటబడాలి, ఆయవ్యయాలు సరితూగాలి, ఇందుకుగాను పాయశక్తులాపాటుబడతామని ఆర్థికమంత్రి ఓకాయయి ఇవాళ తెలిపాడు. అవలంబించిన ఆర్థిక విధానాల్లో ఏమీ లోపం లేదు, భాసున్నవిధానాని నిర్వహామే కుదుటపడింది. ఆదాయం పెంచటానికి కొత్త పన్నులు వేయడట. పాతవే స్థిరపాటు చేస్తాడు. యుద్ధం గెలవవలసి ఉంది కనుక ఆర్థికరాజకీయ సైనిక వ్యవహారమంతా ఒక పట్టున నడపాలని ఇతడు చెప్పాడు. అర్థపాలనలో అపభ్రంశం రూపుమాపుతానన్నాడు.

అమెరికన్ విలేఖరుల యాత్ర

పత్రికా స్వాతంత్ర్యంగురించి పరిశీలనార్థం

న్యూయార్కు, జనవరి 6: అమెరికన్ పత్రికా సంపాదకుల సభవారు ముగ్గురు వ్యక్తుల్ని ఇతర దేశాలలో పత్రికా స్వాతంత్ర్యం యెట్లావుందో పరిశీలించి రావడానికి పంపుతున్నారు. వీరు భారత, చైనా దేశాలకుకూడా వస్తారని తెలుస్తోంది. ఏప్రిల్ నెలలో అమెరికన్ పత్రికా సంపాదకుల సభ సమావేశమౌతుంది. ఆసందర్భానికి వీరు ఈ విషయమై ఒక నివేదిక సిద్ధపరచేయవచ్చును.

ఆకాశ మార్గాన వీరు మొదట బ్రిటన్ చేరుతారు. తర్వాత ఫ్రాన్స్, బెల్జియం, ఇటలీ, బహుశా స్వీడన్, స్విట్జర్లాండ్, స్పెయిన్, గ్రీస్ దేశాలకు పోతారు. తదనంతరం ఈజిప్టు, టర్కీ, ఇరానులమీదుగా ప్రాచ్య దేశాలకు వస్తారు. ప్రాచ్యంలో వారు ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లోనూ, వీలుగాఉంటే దక్షిణాఫ్రికానూ చూడవచ్చు.

ఈ ముగ్గురిలో ఒకరు హెరాల్డ్ ట్రిబ్యూన్‌కు చెందిన విల్బర్ ఫారెస్టు, ఇంకొకరు అట్లాంటా కాన్‌స్టిట్యూషనుకు చెందిన రాల్ఫ్ మాక్‌జిల్, మరొకరు కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన డీల్ కారల్ ఆకర్‌మన్.

గజ్దార్ మంత్రిపదవి వదులుకున్నాడు

కరాచి, జనవరి 8: సింధు రాష్ట్ర ఆర్థికమంత్రి యం. హెచ్. గజ్దార్ మంత్రి పదవికి రాజీనామా దాఖలుచేశాడు. ఈ ప్రొద్దుట రాజీనామాఉత్తరం ప్రధానమంత్రికి పంపాడు.

ఈయన రాజీనామాను గవర్నరు అంగీకరించాడు.

ప్రధానమంత్రికి వ్రాసిన ఉత్తరం ఇది: పర్ ఘులాంగారికి.

మీరు 6 తారీఖు వ్రాసిన ఉత్తరం అందింది.

ముస్లిం లీగు ప్రధాన కార్యదర్శి లియాఖతలీఖాన్ గారు కోరినట్లు నామంత్రి పదవి వదులుకుంటున్నాను. నా జవాబు చూచుకోకుండానే మీరు మీ ఉత్తరం ప్రచురించారు కనుక నేనూ మీలాగానే ఈ ఉత్తరం పత్రికల్లో ప్రకటిస్తున్నాను.

లియాఖత్ అలీతో గజ్దార్ మనవి

రాజీనామా దాఖలు చేయవలసిందేనట

ఢిల్లీ, జనవరి 7: సింధు రాష్ట్ర ఆర్థిక మంత్రి యం. హెచ్. గజ్దారు ముస్లింలీగు కార్యదర్శి నవాబ్‌జాదా లియాఖత్ అలీఖానుగారితో నిన్న సాయంత్రం టెలిఫోనులో మాట్లాడినాడట. సింధు ప్రధాని తనను రాజీనామా పెట్టమన్న సంగతి చెప్పాడట. ఏ మంత్రిఅయినా రాజీనామా ఇవ్వాలని ప్రధాన మంత్రి అడిగితే మరో మార్గంలేదు, రాజీనామా దాఖలు చేయవలసిందే రాజ్యాంగ శాసనంలో విస్పష్టంగా ఉందని లియాఖత్ గారు చెప్పారట.

పశ్చిమ రంగం

1 వ పేజీ తరువాయి

మానాలు తీవ్రమైన దాడిజరిపినవని బ్రిటిష్ విమానశాఖ ప్రకటన.

బాస్ట్రికాకు ఈశాన్యంగా జర్మనులు 8 టాంకులతో, కాల్బలదళాలతో సాగించిన యెదురుదాడి విఫలమైంది. విల్ట్జుకు దక్షిణంగా మిత్రసేనలు సూర్‌నదిని దాటినవి.

మంగళవారంనాడు రైన్‌నదిని దాటివచ్చిన శత్రుసైనికులను పశ్చిమ ఒడ్డున తుడిచిపెట్టడమైనది.

స్ట్రాస్‌బర్గువద్ద జర్మనుల విజృంభణ ఆంతర్యాన్ని గురించి పారిస్‌నుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: మిత్రసేనలు ఆర్డీన్స్‌రంగానికి అదనపు బలాలను పంపకుండా చేయాలనే ఉద్దేశంతో జర్మనులు రైన్‌నదినిదాటి స్ట్రాస్‌బర్గుపై విజృంభిస్తుండవచ్చు. ఈ విజృంభణ వల్ల మిలిటరీఫలితాలు ఎలా వున్నప్పటికీ జర్మనులకు అద్భుతమైనరాజకీయఫలితాలు చేకూరవచ్చు. ఆర్డీన్సు రంగంలో శత్రు సేనలపై మిత్రబలాల సహార కార్యక్రమం ఆశించినంత జోరుగా జరుగుతూవుండక పోవచ్చు. ఫారెగుండ్ స్టేడ్ స్వల్పభూభాగంలో రెండు పాంజెరు దళాలను, ఒక ప్రజాసైన్యదళాన్ని ప్రయోగించి ఆట ఆడిస్తున్నాడు.

వాతావరణ ప్రాతికూల్యంవల్ల మిత్రవిమాన బలాల విజృంభణకుపీల్చేకొద్దీ పుట్టుకొస్తున్నది. మిత్రకూటములన్నీ ప్రాచీనయుద్ధపద్ధతులపై సాగుతున్నవి. ఆర్డీన్స్ ప్రాంతాన్ని చినియోగించుకొని ఇంకా ముందు కదూకాలనే ఆశను జర్మనులు వదలివేసి వుండరు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ

శ్రీ కాళేశ్వరరావుగారి ప్రకటన

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు యీక్రింది ప్రకటన చేయుచున్నారు:

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు అసెంబ్లీ యీ నెల 19 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఏలూరుపురమునందలి గాంధీ జాతీయ విద్యాలయమునందు సమావేశమగుచున్నది. ప్రతిజిల్లా కాంగ్రెసు అసెంబ్లీవల్లను యెన్నుకొనబడిన ప్రముఖ ప్రతినిధులున్నూ, ఆంధ్రప్రాంతములోని గాంధీగారి నిర్మాణ కార్యక్రమమునందు విశ్వాసముగల కాంగ్రెసుపార్టీకి చెందిన శాసనసభ్యులున్నూ మాత్రమేగాక, ఆంధ్రరాష్ట్రముయొక్క అఖిలభారత కాంగ్రెసు సభ్యులున్నూ జైళ్లనుంచి విడుదలైన రాష్ట్రకాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులున్నూ తప్పక హాజరు కావలెనని కోరబడుచున్నారు. ఇంతేగాక కన్వీనరు గారిచే ప్రత్యేకముగా ఆహ్వానింపబడిన వారుకూడ తప్పక దయచేయవలెను.

ఆ సాయంత్రం నూలువడుకుప్రదర్శనం సభ్యులచే జరపబడును గాన సభకు దయచేయువారు తమ చర్కాలనుగాని, తకిలీలనుగాని తీసుకొనిరావలెనని ప్రార్థన. ఈ సమావేశము ముఖ్యప్రాముఖ్యమైనది గాన యిందుకు సంబంధించినవారెల్లరును తప్పక హాజరుకావలెనని కోరడమైనది. తమకు మించిన కారణములవల్ల సభకు రాజాలని వారు అసెంబ్లీలో సభ్యులుగా నుండుటకు తమ అంగీకారమును తెలుపు లేఖను పంపవలెనని కోరబడుచున్నారు.

మద్రాసులో మంత్రివర్గము నేర్పరుచుటకు జరుగుచున్న దుష్ప్రయత్నములను గూడ సభవారు చర్చింతురు. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమును, విద్యార్థి కాంగ్రెసు సంఘమును, యువజన కాంగ్రెసు సంఘమును కాంగ్రెసు అసెంబ్లీతో అనుబంధపరచు పద్ధతులు గూడ చర్చింపబడును గాన అందుకు సంబంధించిన సలహాలనిచ్చుటకు ఆయాసంఘములవారు 5 గురుచొప్పున ప్రతినిధులను పంపవలెనని కోరబడుచున్నారు. సభకు హాజరగువారికి భోజనవసతి సౌకర్యములు పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెసు అసెంబ్లీవారిచే ఏర్పాటు చేయబడుచున్నవి. ఉత్తరములన్నీ పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు అసెంబ్లీ కార్యదర్శి జోగయ్యశర్మ ఏలూరుగారి పేర వ్రాయవలెను.

లియాఖత్ అలీ

రాజీనామా దాఖలు చేయవలసిందేనట

ఢిల్లీ, జనవరి 7: సింధు రాష్ట్ర ఆర్థిక మంత్రి యం. హెచ్. గజ్దారు ముస్లింలీగు కార్యదర్శి నవాబ్‌జాదా లియాఖత్ అలీఖానుగారితో నిన్న సాయంత్రం టెలిఫోనులో మాట్లాడినాడట. సింధు ప్రధాని తనను రాజీనామా పెట్టమన్న సంగతి చెప్పాడట. ఏ మంత్రిఅయినా రాజీనామా ఇవ్వాలని ప్రధాన మంత్రి అడిగితే మరో మార్గంలేదు, రాజీనామా దాఖలు చేయవలసిందే రాజ్యాంగ శాసనంలో విస్పష్టంగా ఉందని లియాఖత్ గారు చెప్పారట.

లుజాన్ దీవిపై దాడి

పెరల్‌హార్బర్, జనవరి 7: అమెరికా మూడవ నౌకాదళానికి చెందిన విమానాల దండు ఒకటి శుక్రవారంనాడు ఫిలిప్పీన్సులోని లుజాన్ దీవిపై దెబ్బతీసింది. ఈ విషయం ఇవ్వాళ అడ్మిరల్ నిమిట్జ్ కార్యాలయమునుంచి వెల్లడైంది. జపాను వారివి 27 విమానాలు నాశనమైనాయట. మరి 14 దెబ్బ తిన్నాయట. అక్కడి నౌకలకూ, ఇతర ప్రదేశాలకూ జరిగిన నష్టం విషయమై వివరాలు వెలికిరాలేదు.

లింగాయెన్ సింధుశాఖలో ప్రవేశం

టోకియో, జనవరి 7: మిత్రయుద్ధ నౌకలు లుజాన్‌పడమటితోస్తాను ఉన్న లింగాయెన్ సింధుశాఖలో చొరబడినాయని జపాన్‌వారి ప్రకటనవల్ల తెలుస్తోంది. ఈ నౌకలకు దండయాత్రాదళాలు తోడువెళ్ళాయి. మిండనావ్ సముద్రానికి పడమటా, దక్షిణానా కూడా మిత్రకాన్వాయ్ దళాలు తిరుగుతున్నాయట.

పాలోన్ అమెరికన్లవశం

మెకార్థర్ కార్యాలయం, ఫిలిప్పీన్స్, జనవరి 7: మిండానో దీవిలోని పాలోన్‌ను అమెరికన్లు వశపర్చుకున్నారు. ఆ సందర్భంలో వారు జపాన్‌వారి సరఫరా గిడ్డంగులనూ, రాకపోకల మార్గాలనూ ధ్వంసం చేశారు. అమెరికన్ విమానాలు మానిలాలోని వైమానికాశ్రయంపై దాడి జరిపినప్పుడు జపాన్‌వారిని 18 విమానాలు నాశనమైనాయి.

పాలోన్ గురువారంనాడు వశమైంది. ఇది మిండానో వాయవ్య చివరను ఉంది.

సురిబాచిపై దాడి

పెరల్‌హార్బర్, జనవరి 7: అమెరికన్ విమానాలు శుక్రవారంనాడు ఫ్యుకైల్ దీవులలోని పారముషిర్‌లోని సురిబాచిపై దాడిచేశాయి.

మిలిటరీ దృష్టిలో చూస్తే, స్ట్రాసుబర్గు పరిస్థితికంటే, ఆర్డీన్సురంగం పరిస్థితే చాలా రెట్లు ప్రధానమైనది. ఉపసంహరణ కార్యక్రమంవల్ల యుద్ధాలలో విజయం ఎన్నడూ లభ్యంకాదని ఒక ప్రతీతి. ఒకసారి ఒక ప్రాంతాన్ని కోల్పోతే తిరిగి దాన్ని ఆక్రమించుకోడానికి కొంత తతంగం జరగవలసి వుంటుంది.

ఆల్సేస్‌లోనూ, సార్‌లోయలోనూ జర్మనులు తాము (నాజీలు) ఆనుకున్న దానికంటే యెక్కువ ప్రయోజనాలనే సాధించారు. ఈ ప్రయోజనాలను నాజీలు పూర్తిగా వినియోగించుకోరని భావించడం శుద్ధ అవివేక మవుతుంటుంది.

వ్యవసాయదారుల అభివృద్ధి

భారతీయార్థిక మహాసభ సూచనలు

అట్లాంటిక్ ప్రణాళిక

సమ్నర్ వెల్స్ ప్రకటన

న్యూయార్కు, జనవరి 4: సమ్నర్ వెల్స్, న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్‌లో ఇల్లా వ్రాశారు: అట్లాంటిక్ ప్రణాళిక జనసామాన్యి గూర్చి రూజ్‌వెల్టు అన్యతంత్రుడు గావించిన ప్రకటనలపై ప్రజలలో కలిగిన ప్రవృత్తి ఈ మధ్యన జరిగిన అత్యద్భుత సంఘటనలలో ఒకటి. అది సర్వాంగ సంతకాలై ముద్రలు పడిన లాంఛన పూర్వకంగా నడచిన ప్రణాళికాదని రూజ్‌వెల్టు అనినందున అసలు అట్లాంటిక్ ప్రణాళిక మిథ్య అని లోకం పురుద్ఘాటిస్తున్నారు. అయినా జనకౌశలంలో యెంత శాస్త్రసమ్మతిమై ఉన్నదో ఇప్పటికు అది అట్లాగే ఉన్నది. బయటికి వచ్చినవాటికన్నా నేడు విస్తారము ఆచరణలో నున్నది. అది సంకేతం చేసిన ఒడంబడికకన్న తానూ, చర్చిలూ సంయుక్తంగా గావించిన ప్రకటన అని రూజ్‌వెల్టు అన్నారు. యుద్ధానంతరం ఇరు ప్రభుత్వాలు చెయ్యవలసినవి అందు తెలిపారు. అప్పటికి అమెరికా యుద్ధంలో తనల్కాన లేదు వారివాటికిఉండే అధికారాలను పురస్కరించుకొనే ఇరురాజ్యాల పెద్దలూ చెప్పుకున్నారు.

నాడు నేడూగూడా రెండు ప్రభుత్వాల పద్ధతులూ ప్రయోజనాలు దాన్ని బట్టే జరుగుతున్నాయి. 1941 ఆగస్టులో ఎంత చెల్లవలసిఉందో 1945 జనవరిలో గూడా వారు దానికి అంత బాధ్యులే అయిఉన్నారు.

శాంతిస్థాపనలో అట్లాంటిక్ ప్రణాళిక ప్రకారం నడుస్తారా లేదా, ఇప్పుడు అమలులో ఉందా లేదా అనే సందేహం అమెరికా దేశస్థులెవ్వరికీ ఉండనవసరం లేదు. వారు త్వరలో ఈ సూత్రాల నమలుపరచటానికి చర్యగైకొంటేనే తప్ప మిత్రరాజ్యాల ఆదర్శాలు సాగవనేభయం ఉండటం న్యాయమైనదే.

జర్మన్ శ్రేణి విచ్ఛేదం

15-వ సైన్య కార్యాలయం, ఇటలీ, జనవరి 7: 8-వ సైన్యానికి చెందిన కెనడా బలగాలు ఉన్న కొమ్మాషియో ప్రాంతమే ఇటలీ యుద్ధంలో ప్రాధాన్యం వహిస్తోంది. గనులూ, జలమయ ప్రదేశాలూ మొదలైన అడ్డంకులను లెక్కచేయక జనరలు ఫాన్ టాంకులూ, కాల్బలమూ పోరాడుతున్న జర్మను పంక్తిని చెదరగొట్టేశాయి.

అల్బర్టో నుంచి పడమరగా పారిపోతున్న జర్మనులు తమ శతఘ్నీ స్థానాలను చేరుకున్నారు. 5 వ సైన్యరంగంలో మంచు విపరీతంగా కురవడంవల్ల యుద్ధం మంద కొడిగా ఉంది. బోలోగ్నాకు దక్షిణాన ఉన్న మాంటిగ్రాంజె ప్రాంతంలో జర్మనుల రాకెట్లు పడినాయి.

మాన్వింగ్ ఆక్రమణ

కాండీ, జనవరి 7: భామో సమ్మేళనం బాటమీదఉన్న 30 వ చైనీయుదళం మాన్వింగ్‌ను ఆక్రమించుకున్నట్లు అ. ఆ. సై. కో. ప్రకటన వల్ల తెలుస్తోంది. మాన్వింగ్ భామోకు 63 మైళ్ల దూరాన, మ్మేకంకు 7 మైళ్లు పడమటనూ, పంకంకు దక్షిణాన 4 మైళ్లల్లోనూ ఉంది.

50 లక్షల మంది కొత్త సైనికులు

వాషింగటన్, జనవరి 6: అంగబలం తక్కువగా ఉందని అధ్యక్షుడు రూజ్‌వెల్టు హెచ్చరించిన కొద్దిసేపటికే ప్రభుత్వమువారు శాసనం ఒకటి జారీచేశారు. 18-37 ఏళ్ళ మధ్యవారు 50 లక్షల మంది సైన్యములో జేరవలసి ఉంటుంది.

రైతులకి మాత్రం ఈ శాసనం వెల్లదు. దేహదార్ఢ్య ప్రమాణం తగ్గించేశారు.

మహాత్ముని ఆరోగ్యము

వార్ధా, జనవరి 8: నిన్నటి కంటె నేడు మహాత్మునికి సుఖంగా వున్నది. రాత్రి ఆయన బాగా నిద్రపోయెను. ప్రార్థనలకు ఆయన హాజరగుచున్నాడు. నూలు వడుకుచున్నాడు. కొద్ది మూరము నడుచుచున్నాడు. (అ. ప్రె.)

చిత్తు హిందూస్థృతి

బొంబాయిలో వ్యతిరేకసభ

బొంబాయి, జనవరి 7: చిత్తు హిందూస్మృతి వ్యతిరేక సభ ఇవాళ ఇక్కడ జరిగింది.

శ్రీ శ్రీ శ్రీ పూరీపీఠం శంకరాచార్యుల వారు సభాపతిగా ఉన్నారు. అన్ని ప్రాంతాలనుంచి పండితులు వచ్చి ప్రసంగించారు. చిత్తు హిందూస్మృతికి అయిష్టం తెలుపుతూ తీర్మానించి ఈ శాసనానికి ఒప్పుకోవద్దనీ రాష్ట్రపతిని రద్దుచేయమనీ వైస్రాయిని వేడుకొన్నారు.

మరణసుంకాలు వేయడానికి ప్రయత్నం

భారత రాజ్యాంగానికి పార్లమెంటులో త్వరలో సవరణ

వ్యవసాయ ఆస్తికి వర్తింపజేసేవచ్చు

బొంబాయి, జనవరి 8: వ్యవసాయం చేసే భూములుకాక లభికరమైన ఆస్తికి వచ్చే సంవత్సరం (1945 ఏప్రిల్ లగాయతు) మరణసుంకాలు తప్పనిసరి కానున్నది. భారత ప్రభుత్వంగారిది తలబెట్టారు. ఇందుకుగాను భారతరాజ్యాంగ కార్యదర్శి త్వరలోనే పార్లమెంటులోని భారతరాజ్యాంగ శాసనానికి సవరణ ప్రతిపాదిస్తారు. వ్యవసాయిక భూమికాక ఇతరమైన ఆస్తికి మరణసుంకాలు అని ఫెడరల్ లెజిస్లేటివ్ జాబితాలో చేర్చవలసిందిగ ప్రతిపాదిస్తారు. పార్లమెంటు ఆమోదించినాక కేంద్రశాసనసభలో తగినశాసనం ఒకటి చేస్తారు. దేశంలో ఆస్తిపరులు ఈ పన్నును ప్రతిఘటించి తీరుదురు. మిగిలిన పన్నులకన్న ఇందులో పన్ను విధింపు ఎక్కువ అవుతుంది. 86 ఏళ్లు పాటు ఇలాంటి శాసనం చేయకుండా ఊరుకున్నాము యూరపులోఅన్ని రాజ్యాలూ, ఆఖరికి సింహళద్వీపం సహితం ఈ సుంకం విధిస్తున్నవి మనమింక జాగుచేయకూడదని కేంద్రప్రభుత్వం భావిస్తున్నది. వారసులకు సంక్రమించే ఆస్తిమీద పన్ను విధింపును గురించి 1935 లో టాక్సేషన్ ఎన్‌క్వైరీ కమిటీవారు విచారించి స్వార్థంవల్లను న్యాయశాస్త్రం ఆసరాగా యుక్తి చేసినీ ఈ పన్ను ఇవ్వకుండా ఎక్కడ తప్పించుకుపోతారో అని అసలు పన్నే విధించకుండా ఉండటం సబబుకాదు. అంతగా అయితే కొన్ని సందర్భాల్లో శాసనం మృదువుగా చెలాయించవచ్చునని నిర్ణయించివున్నారు. నూటికి కనీసం అరమంచి 6 వరకూ 5 వేలయా మించిన ఆస్తిమీద నూటికి కనీసం ఆర్థరూ మొదలుకొని 6 రూపాయల వరకు పన్ను విధించవచ్చునని కూడా తెలిపియున్నారు. ప్రభుత్వం ముందుగా ఈ సూచన పాటినే సంచిదనుకుంటున్నారు. ఇలా అయితే కొన్నేళ్ళల్లో కేంద్రప్రభుత్వపు ఆదాయంలో సగం ఆదాయపు పన్నులవల్ల మిగిలిన సగం మరణసుంకాలవల్ల వస్తుంది. యూనైటెడ్ కింగ్డంలో పదోవంతు ఆదాయం ఇలా మరణసుంకాలవల్లనే లభిస్తున్నది.

సప్రూ లాహోరు ప్రయాణం

మాస్టర్ తారాసింగును చూడటానికి సప్రూగారు ఈ నెల రెండోవారంలోనో మూడోవారంలోనో లాహోరు పోతారు అనునమెట సర్ జగదీశప్రసాదుగారు కూడా పోవచ్చును.

కీ॥ శే॥ టి. ఆర్. నటరాజనుగారు

మదరాసు ప్రభుత్వం న్యాయశాఖ అసిస్టెంటు కార్యదర్శిగ నుండిన టి. ఆర్. నటరాజనుగారు తిరువళిక్కేణిలో నిన్నను (7 తేదీన) మరణించిరని తెలుపుచున్నారు విచారమగుచున్నది. (ఒ. వి.)

విత్తులకు గ్రాంటు

తంజావూరు, తూర్పు పడమర గోదావరి జిల్లాలందు మంచి విత్తనాలు అభివృద్ధి చేయు స్కీములు 1944-45 సం॥ నందు కూడ అమలుజరుగునట్లు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

కలరా హెచ్చరిక

పైదాపేట, పొన్నేరి, తిరువల్లూరు తాలూకాలందు కలరా ప్రబలియున్నది. ఇది మదరాసునకు చేరియున్నవి గావున నగరానికిగూడ యీజాడ్యం వ్యాపించే అవకాశములున్నవి. కనుక మదరాసులో నున్నవారంతా కార్పొరేషను వైద్యశాలలందు సరోధకపు టీకాలు వేయించుకోవాలని ఆహారాదులందు పరిశుభ్రంగా నుండాలనియు కార్పొరేషను హెల్త్ఆఫీసరుగారు హెచ్చరించు చున్నారు.

1935 చట్టం పూర్తిగ అమలు జరగాలి

సప్రూసంఘానికి రాజగోపాలాచారి సూచన

మదరాసు, జనవరి 8: సి. రాజగోపాలాచారిగారు, సప్రూ సంఘంవారికి రాజ్యాంగ నిర్మాణం గూర్చి ప్రస్తుతము ప్రణాళికను దాఖలుచేసినట్లు తెలియుచున్నది. ప్రస్తుత యుద్ధపరిస్థితులబట్టియూ, గాంధి - జిన్నా సంభాషణలలో స్పష్టమయిన ముస్లిము లీగు అధ్యక్షుని వైఖరినిబట్టియూ, లేదే దేమంటే, 1935 చట్టంలోగల రాజ్యాంగ విధానం రద్దుచేయబడిన రాష్ట్రాలలో తిరిగి అది అమలు జరిగితే ఇప్పుడు ప్రస్తుత ప్రతిష్టంభనం తొలగనేరదు. అందరంగీకరించిన ఒడంబడిక లేనపుడు 1935 చట్టంలో పేర్కొనబడిన ఫెడరేషను అమలుసందుచేయగాని లీగు అధ్యక్షుని సహకారవాదానికి దింపలేదన్న రాజాజీ ఉద్దేశం. అందరి కంగీకృతమగు రాజ్యాంగవిధానం అమలు జరిపేముందు, ఏకోవిధమగు ప్రజాప్రతినిధి ప్రభుత్వం రాష్ట్రాలందు, కేంద్రమునందు ఉండవలెను. అపుడుగాని వివిధ పార్టీలవారు సాంఘికసమస్యాపరిష్కారానికి అంగీకరించరు. అంతవరకు గత సెప్టంబరులో నూదించిన విధజనసమరతులు, సరిహద్దులు, జనసంఖ్యలు, పైబిసైటు గూర్చినవి, ఉజ సంహరించుకోకుండ నుండాలని రాజగోపాలాచారిగారి యుద్దేశము.

సర్ కట్టమంచి రామలింగరెడ్డి జాతీయ బహుమానం

సర్ కట్టమంచి రామలింగరెడ్డిగారి జాతీయ బహుమానం (రూ 1116) యీ వత్సరము గణిత శాస్త్రజ్ఞులకు ఒసంగబడును. వివరములు ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారువద్ద బడయవచ్చును.

రూపాయ కక్కుర్తికి 3 మాసాల కఠిన శిక్ష

క్రిష్ణగిరి (నాడియా), జనవరి 6:— ఒక్క రూపాయకు అపహరించిన నేరానికి యూనియను బోర్డు ప్రసిడెంట్, ఆబ్దుల్ లతీఫకు, నాడియా సెషన్సు జడ్జి 3 మాసాలు కఠినశిక్ష విధించాడు.

కేసు తప్పిళ్లు ఇవి: రంగుట్ మేజిస్ట్రేటు ఆ యూనియను చౌకీదారుకు ఒక రూపాయను ఈనాంగా ఇవ్వదలిచాడు ఆ ఉద్దేశంతో ఆయన దానిని ప్రెసిడెంటుకు పంపాడు. ప్రెసిడెంటు దానిని అపహరించి, ఒక దొంగ రసీదును సృష్టించాడు. తనకు ఈనాం మాట్టేనట్లు చౌకీదారు ఆ రసీదు ఇచ్చాడని అతడంటాడు. కాని ఆరసీదులోని వేలిముద్ర దొంగ వేలిముద్ర.

మైసూరు మహారాజా కర్నూలుజిల్లా యాత్ర

నంద్యాల, జనవరి 7: కర్నూలుజిల్లా యాత్ర చేస్తున్న ఘ. వ. మైసూరు మహారాజావారు ఈ 5 వ తేదీన ఇక్కడికి వచ్చారు. మహారాజావారు శ్రీశైల మల్లికార్జునుని దర్శిస్తారు.

మద్రాసు రేసులు

1944-45

మొదటి స్ప్రింగ్‌మీటింగు

13-1-1945 శనివారము

వెంకటగిరి మహారాజా మెమోరియల్ కప్

20-1-1945 శనివారము

ది ట్రేడ్సు కప్

ది కలకత్తా కప్

వేలము అమ్మకము

దిగువ ఆస్పత్రులకు ది 1-4-1945 మొదలు 31-3-1946 వరకు కావలసిన ఆహారసామగ్రులు, యితర ఆస్పత్రి సామానులు, సప్లయిచేయు హక్కులు, మద్రాసు సిటీలోని గవర్నమెంటు ఆస్పత్రుల విషయములో, మద్రాసు, గవర్నమెంటు జనరల్ ఆస్పత్రిలో, ది 25-1-45 గురువారం మధ్య 2 గంటలకును ఇతర పూళ్లలో రెండు హెడ్‌క్వార్టర్సు ఆస్పత్రులలోను, 1945 జనవరి 25-వ గురువారము పగలు 11 గంటలకును బహిరంగ వేలములో అమ్మబడును. మిగతా వివరములకు ఆయా ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు వ్రాసి తెలిసికొనవచ్చును.

(1) గవర్నమెంటు జనరల్ ఆస్పత్రి, మద్రాసు.
(2) గవర్నమెంటు స్టాన్లీ ఆస్పత్రి, మదరాసు.
(3) గవర్నమెంటు రన్ను ఆస్పత్రి, మద్రాసు.
(4) స్త్రీలకు విడ్డలకు గవర్నమెంటు ఆస్పత్రి, మదరాసు.
(5) గవర్నమెంటు మెంటల్ ఆస్పత్రి, మద్రాసు.
(6) కింగ్‌జార్జి ఆస్పత్రి, విశాఖపట్టణము.
(7) రాజా మిరాస్‌దార్ హెడ్‌క్వార్టర్సు ఆస్పత్రి, తంజావూరు.

శ్రీలక్ష్మీ పార్కు డైమండ్ వర్క్స్
జన్నిస్ వజ్రములు
ఉన్నతమైన తయారింపు.
యిన్‌వెంటర్స్:
చెన్ని రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరువిశాపల్లి.

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.
హెడ్ ఆఫీసులోను, బ్యాంకుబ్రాంచీలలోను యిపుడు రు 10,000 లు అంతకు మించిన మొత్తములకు సీజన్‌డిపాజిట్లు 3 మొదలు 6 మాసములవరకు దిగువ తెలిపిన వడ్డీ రేటుప్రకారము తీసికొనబడును.

3 నెలలు	...	2¼% సం॥కు
4 & 5 నెలలు	...	2½% ,,
6 నెలలు	...	2¾% ,,

1945 సెప్టెంబరు 30-వ తేదీకి మించి యే డిపాజిటుగూడ నిలవ యుండగూడదు.
ఎన్. గోపాలఅయ్యరు, కార్యదర్శి.
IBN/102

సచిత్రము
1945 దయరీ క్యాలెండరు, మా మెట్రో న్యూగోల్డు ఆభరణములను వ్యాప్తిచరమటకుగాను, 1945 సంవత్సరపు దయరీ క్యాలెండరు ఉచితముగా నిచ్చుటకు నిశ్చయించినాము. నేడే ఆభరణముల కొంటిమ్పిరు దయరీ క్యాలెండర్లకు వ్రాయుడు
Crystal Commercial Co., K, C. Amritsar.

కుష్ఠు, బొల్లి
వగైరా మేహపుచ్చలు, సెగ, నవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స: కాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు, వి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం. తూర్పుగోదావరి జిల్లా.



ది న్యూపనల్ ట్రేడింగ్ కంపని, బొంబాయి, 3.
ఆంధ్ర & తత్సమీపతాలకు దేజంట్లు:
కే. వి. నారాయణరావు బ్రదర్సు, బెజవాడ.

ఉత్తరవిశాఖకు వైద్యసహాయము

ఆంధ్రమహాసభవారి కోరికమీద ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రశాఖవారు కార్యమునకు పూనుకొని యీ తీర్మానించినారు.

ఉత్తర విశాఖపట్టణం జిల్లాలో ప్రబలియుండే అనారోగ్యపరిస్థితులను గురించి పరిశీలించి విచారించి సంరక్షణ కేంద్రములను పెట్టేందుకుగాను ఆంధ్రమహాసభ కార్యదర్శులవారికిని విశాఖపట్టణంజిల్లా పీపుల్సు రిలీఫ్ కమిటీవారికి ఏర్పడియుండు యితరసంఘములకును సిఫారసు చేయవలెను.

కేంద్రములను నడుపుటకు ఉత్తర విశాఖపట్టణం మెడికల్ రిలీఫ్ ఫండు అనే నిధికి రొక్కము, మందులు, విరాళాలుగా వసూలుచేయవలెను. అవసరానుకూలములనుబట్టి తగినమరతులమీద డాక్టర్లను నియోగించవలెను.

ఆంధ్రశాఖాధ్యక్షులు డాక్టరు పి. గురుమూర్తిగారును, కార్యదర్శి డాక్టరు ఎం. బి. కృష్ణారావుగారును యితర వైద్యులతో జబ్బులు యెక్కువగా యుండే ప్రాంతాలకు వెంటనే బయలుదేరుచున్నారు. హౌస్ సర్జను తరఫీరుపొందినయం. బి. బి. యస్‌లు, డాక్టర్లను నియమించి కేంద్రములను నడపుట వీరి యుద్దేశ్యము. వారికి సరియైన భృతికూడ నిర్ణయింపదలచినారు. స్వంతముగా బిచ్చిక దళములో చేరలేనట్టి డాక్టర్ల సర్వసహాయమును, ఆర్థిక సహాయములో గూడా, పొందుటకు వీరు నిశ్చయించి తమ ప్రాంతీయ సంఘములను యీపనికై నియోగించుచున్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యశాఖవారు యీరీతిగా కార్యక్రమము ప్రకటించినందులకు నా పరముగను, ఆంధ్రమహాసభ పరముగను వారికి హృదయపూర్వకమయిన యభివందనములను సమర్పించుచున్నాను. ఆంధ్రదేశములోని డాక్టర్లు త్యాగము, సేవాపరాయణులనుట నిస్సందేహము

ఈ సంఘమువారు పూనుకొనిన పని విజయవంతమై శీఘ్రముగా ఉత్తరవిశాఖ జిల్లాకు వైద్యసహాయము పూర్ణముగా లభించును గాక యని ఎదురు చూచుచున్నాను.

గా॥ హరిసర్వోత్తమరావు,
ఆంధ్రమహాసభి ప్రధానకార్యదర్శి.

విశాఖ క్షామనివారణ

శ్రీకాకుళం, జనవరి 4: జనవరి 2 తేదీ సాయంత్రం ఆముదాలవలసలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గము శ్రీ బెండి అప్పల సూరిగారి అధ్యక్షతనను జరిగెను.

జిల్లాలో వివిధ ప్రాంతములలో గవర్నమెంటు అధికారులే ధాన్యపుపంట విషయమై అంచనా లెక్కలు హెచ్చుగా వేసినారు. రైతుకు నష్టములేకుండా ప్రభుత్వం ఏర్పాటుచేయవలెను. పంటల అభివృద్ధికి క్రొత్త ప్రాజెక్టులు నిర్మించవలెను. జిల్లా కాంగ్రెస్ అధ్వర్యమున కరువునివారణ కమిటీ యేర్పడేవరకు ఉత్తర విశాఖ జిల్లా కిసాన్ కాంగ్రెస్ క్షామ నివారణ సంఘమును నిర్మించుటకు తీర్మానించిరి. పిమ్మట శ్రీయుతులు గరిమెళ్ల కుమారస్వామి (అధ్యక్షుడు), ప్రభా రామకృష్ణారావు (ఉపాధ్యక్షుడు), తమ్మినేని పాపారావు (కోశాధికారి), అట్టాడ కృష్ణమూర్తి, కొర్ల హరికృష్ణచౌదరిగార్లు సంయుక్త కార్యదర్శులుగ యెన్నికోబడిరి.

ఉ॥ వి॥ జిల్లా కాంగ్రెస్ ప్రచారకుల సభ

ఉత్తర విశాఖజిల్లాలోని కాంగ్రెసు వర్కరులసభ 2 వ తేదీన శ్రీ గేదెల చంద్రయ్యనాయుడుగారి అధ్యక్షతను జరిగెను. జిలాలో నిర్మాణ కార్యక్రమముగురించి శ్రీయుతులు గరిమెళ్ల కుమారస్వామి, రాజురు రామకృష్ణారావుగారు ఉపన్యసించినారు. జిల్లాలో నిర్మాణ కార్యక్రమము క్రమబద్ధులపైని సాగించ తీర్మానించెను.

శ్రీ త్యాగరాజ ఆరాధన

మదనపల్లి, జనవరి 4: మదనపల్లిలో శ్రీ త్యాగరాజ ఆరాధన యు గాగరాజరావుగారి గృహమున వేడుకగ జరిగెను. ఆరాధన ముగిసిన పిమ్మట జరిగిన ద్రాక్షమైన సంగీత కచ్చేరీలో శ్రీ యం. శంకరనారాయణశాస్త్రి, యం. యస్. నరహరి (గాత్రము), యు. లక్ష్మణరావు (వీణ), బి. నారాయణ (మృదంగము), ఆర్. నారాయణస్వామి (బుల్‌బుల్ తరంగ) గార్లు పాల్గొనిరి.

పిఠాపుర రంగారెడ్డిగారి విడుదల

గిద్దలూరు, జనవరి 4: అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యులును, కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులును అయిన శ్రీయుత పిఠాపుర రంగారెడ్డిగారు, 1942, ఆగష్టుమాసమునుండి నేరారోపణ ఖైదీగా నిర్బంధమునందుండి 2½ వత్సరముల అనంతరము నిన్నటిదినము పల్లూరు సెంట్రలు జైలునుండి విడుదల అయినట్లు ఇచటకు తంతివార్త వచ్చినది.

బాదినగడ్డ ప్రాజెక్టు అవసరం

కోడూరు పండ్లపరిశ్రమ పోగూడదు

రాజంపేట రైతుమహాసభ

రాజంపేట, జనవరి 3: జనవరి 1, 2 తేదీలలో రాజంపేటలో శ్రీ పంజం పట్టాభిరామరెడ్డిగారి అధ్యక్షతను జరిగినది. ఆహ్వాన సంఘాధ్యక్షుడైన శ్రీ గుత్తా వెంకట్రామా నాయుడుగారు ప్రతినిధులను ప్రేక్షకులను ఆహ్వానిస్తూ అధికాహారోత్పత్తియే యీనాటి రైతుల దేశభక్తియుతమైన కార్యక్రమమనీ, ఆపన్నిత్రబాధ్యతను రైతుల దరాను సర్వత్రిచాలనీ ఉద్ఘాటించారు.

శ్రీ ముక్కామల నాగభూషణంగారు తన ప్రారంభోపన్యాసములో మానవునికి నీరు యెంత అవసరమో, పైర్లకుగూడా నీరు అంతఅవసరము. వ్యవసాయాన్ని అభివృద్ధికరమైన నూతన విధానాలతో సాగించాలి. రాయలసీమ భూములకు నీళ్లు సమృద్ధిగఉంటే చాలాసారవంతమైనవి అవుతవని, అని అన్నారు.

శ్రీ పట్టాభిరామ రెడ్డిగారు తన అధ్యక్షోపన్యాసములో రైతుసంఘాలలో యేకక్క రాజకీయపార్టీ విధానాన్ని రుద్దకూడదు. అన్ని రాజకీయపార్టీలకు రైతుసంఘాలలో స్థానం ఉండవలెను.

కేంద్రప్రభుత్వపు ఫల పరిశోధన స్థానాన్ని ప్రస్తుతమున్న కోడూరులోనే శాశ్వతముగా వుంచాలి. అంతేగాక పండ్లకానింగు ఫాక్టరీని పరిశోధనకు నిర్మించాలని కోరారు.

చెయ్యేటికి బాదినగడ్డవద్ద ప్రాజక్టు నిర్మించితే తాలూకాలో షుమారు 25 వేల యకరాలు మాగాణి పారుఅవుతుంది. అది జిల్లాలో ఆహారసమస్యా పరిష్కారానికి చాలావరకు తోడ్పడుతుంది. కావున ప్రభుత్వమువారు వెంటనే ఆ ప్రాజక్టును నిర్మించాలి- అని తీర్మానించారు.

ప్రభుత్వము ఆహారపదార్థాలను అవసరప్రాంతాలలో కంట్రోలుచేట్టకు కొనితరుగుప్రాంతాలలో నిల్వచేసి కంట్రోలు రేట్లకే అచ్చటిప్రజలకు అమ్మాలనీ తాలూకాలో పశువుల జబ్బులు అధికముగా ఉన్నందున వెంటనే ఒక సంచారపు పశువుల డాక్టరును అదనంగా నియమించాలనీ ఎరువులు తాలూకాలో నాలుగు కేంద్రాలలో నిల్వచేసి అమ్మాలని అధికాహారోత్పత్తికి గాను మైరకు ఇత్రిగేషన్లు నిర్మించాలి అనీ రాజకీయ నాయకులను విడుదలచేస్తూ, జాతీయప్రభుత్వం వెంటనే స్థాపించాలనీ తీర్మానించారు.

ఈ తీర్మానాలను అమలులోనికి తెచ్చేందుకు, ప్రభుత్వముతో రాయబారము నడుపుటకు ముగ్గురు సభ్యులుగల ఒక కమిటీని నిర్మించారు. ఆ కమిటీకి శ్రీ పంజం పట్టాభిరామరెడ్డి, శ్రీ గుత్తా వెంకట్రామానాయుడు, శ్రీ పంజం నరసింహారెడ్డిగార్లను యెన్నుకొన్నారు. 2 వ తేదీ సాయంత్రం గొప్పగా వూరేగింపుజరిగినది.

రాత్రి శిల్పి మునుస్వామి ఆచారిగారిచే వ్యాయామప్రదర్శనం జరిగింది. తరువాత చిత్రవిచిత్రవేషాలు "సత్యాత్రాపము" అను నాటకము ప్రదర్శించబడు అయినది. ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ నాగా రెడ్డి రెడ్డిగారి అభివందనములతో మహాసభ పూర్తియైనది.

గుంటూరు ఆహారపరిస్థితి

బియ్యము బాగాలేవు

గుంటూరు, జనవరి 4: గుంటూరు బియ్యపురేషనింగు దుకాణములలో క్రొత్త బియ్యము ప్రజలకు ఇస్తున్నారు. బియ్యం యేమీ బాగాలేవు. ఎక్కువనూకలతోనూ, తౌడుతోను కలసి ఉంటున్నవి.

ఈ దినము రేషనింగు ఆఫీసరు క్రొత్త ధాన్యము వస్తున్నదనీ ఒక 1000 బస్తాల పాతధాన్యము పెట్లూరునుండి రవాణాఅయినదనీ ఆ బియ్యము గర్భిణి స్త్రీలకు, అనారోగ్యముగా నున్నవారికి యిస్తారనీ చెప్పారు. ఇంకెవరికు గోధుమలు, రవ్వ దొరకుటలేదు.

కృష్ణాజిల్లా ప్రజాహారకమిటీ కార్యవర్గసమావేశం

కృష్ణాజిల్లా ప్రజాహారకమిటీ కార్యవర్గ సమావేశం జనవరి 12 తేదీనాడు మధ్యాహ్నం 12 గంటలకు బెజవాడలో శ్రీ రామమోహన లైబ్రరీలో జరుగుతుంది. క్రొత్తధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన సీలింగ్ ధరలను గురించి, ధాన్య నేకరణ, కొరత ప్రాంతాల కవసరమైన ధాన్యాన్ని ప్రభుత్వము కొని నిల్వచేయు విషయము లను గురించి, క్రొత్త ఇరిగేషన్ స్కీములు, పైర్ల సేల్ స్కీములు, పెరువుల మరమ్మతులు మొదలైన విషయములను గురించి, పట్టణాలలోని రేషనింగు పరిస్థితులను గురించి యీ సమావేశంలో చర్చించబడును.

ఉపాధ్యాయ పండిత పరిషత్తు

దేశభాషాపండితావశ్యకత

పెదగొండ, జనవరి 4: జనవరి 1 వ తేదీవరకూ జరిగిన ఉపాధ్యాయపండిత పరిషత్తువారు చేసిన తీర్మానాలు:

ఉపాధ్యాయ పండిత పరిషత్తున కొనసాగిన సేవను గుర్తించి శ్రీ జంపాల వేంకటకృష్ణంగారికి "సద్గోమిత్ర" అను బిరుదము నొసంగుచును, తీర్మానములు చేయబడినవి.

లోకల్‌బోర్డు మునిసిపల్ పాఠశాలా పండితులకు నిస్వ డిమ్చుచున్న రూ. 45. 2/2, 75 స్కేలును రు. 45. 5/2, 75 స్కేలుగా మార్చవలెననియు, పాఠశాలా పండితులకు ప్రైవేటు పాఠశాలా పండితులకు నిదేస్కేలు నిర్పింపవలెననియు, ఇటీవల తొలగింపబడిన హిందూస్థానీ పండితుల స్థానములు పునరుద్ధరింపజేయవలయుననియు, 6, 7, 8 తరగతులలో పెక్షను తేకున్నను హయ్యరు ఎలిమెంటరీ స్కూళ్లలో దేశభాషా పండితులను తప్పక నియమింపజేయవలయుననియు, పండితులను గూర్చిన విషయము లన్నింటను ఉపాధ్యాయ పండిత పరిషత్తుయొక్క సలహాలను పాటింపవలయుననియు, ప్రభుత్వము వారిని కోరుచు తీర్మానములు చేయబడెను.

పాఠ్య నిర్ణాయకసంఘములో పండితులకు తగిన ప్రాతినిధ్య మొసగజేయవలెననియు, సంస్కృత కళాశాలలలో సంఖ్యా నియమము పాటింపకుండ గ్రాంటు నియ్యవలెననియు, సహాయ పరీక్షక పదవులకు పండితులనుగూడ నియమింపజేయవలెననియు, చెన్నరాష్ట్ర విద్యాశాఖాధికారులను కోరుచు తీర్మానములు గావింపబడెను.

1945 సంవత్సరమునకు నూతన కార్యవర్గసభ్యులుగా నీక్రిందివారు నెన్నుకొనబడిరి. 1. శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రి (అధ్యక్షుడు) ధవళేశ్వరము తూర్పు గోదావరిజిల్లా, 2 శ్రీ గరిమెళ్ల వెంకటలక్ష్మీనరసింహశాస్త్రి (ఉపాధ్యక్షుడు) అమలాపురము, 3 శ్రీ జాస్తి వేంకటనరసింహారావు (ప్రధాన కార్యదర్శి) కొల్లూరు గుంటూరుజిల్లా, 4. శ్రీ కొత్తపల్లి సత్యనారాయణచౌదరి (సహాయ కార్యదర్శి) చీరాల, (5) బుచ్చిపాల వేంకట నరసింహం (కోశాధ్యక్షుడు) దుగ్గిరాల, (6) మాలెంపాటి ధర్మారావు (కొల్లూరు), (7) సూరపనేని సుబ్బయ్య (గుడివాడ), (8) త్రిపురనేని సుబ్రహ్మణ్యం (గుడివాడ), (9) మిక్కిలినేని సుబ్బారావు (పెడనపల్లు), (10) ఇంద్రకంటి నాగేశ్వరశర్మ (కాకినాడ), (11) వేదుల వెంకట్రావు (కాకినాడ), (12) చతుర్వేదుల సూర్యనారాయణశర్మ (బుచ్చిరెడ్డిపాలెం), (13) పిన్నలరాజు సుబ్రహ్మణ్యశర్మ (కావలి), (14) కొసరపుల ఆనంద రామశాస్త్రి (నెల్లూరు), (15) ప్రతివాది భయంకరం కృష్ణమాచార్యులు (ఏలూరు), (16) జొన్నలగడ్డ నారాయణశాస్త్రి (బందరు), (17) విశ్వనాథ నరసింహము (రాజమండ్రి), (18) మద్దులపల్లి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి (నందియాల), (19) జనమంచి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి (కడప), (20) కె. సుబ్బరామప్ప (మదనపల్లి), (21) తొగరేపాటి భాస్కరశాస్త్రి (ఆదవాని), (22) డి. వి. యస్. నారాయణమూర్తి (పాలకొండ), (23) బులుసు వెంకటరమణయ్య (మదరాసు), (24) గబ్బిట మృత్యుంజయశాస్త్రి (హిందూపురము.)

బాంబే ప్రొవిన్షియల్ పీపుల్స్ థియేటరు కాన్ఫరెన్సు

బొంబాయి, జనవరి 6:

పైథాఖాఫరన్సు యీనెల యీ 4నుండి 9 వరకు బ్రహ్మాండముగా బాంబేక్రానికల్ పత్రికా సంపాదకులైనట్టి సత్యుల్ అబ్దుల్లా బ్రెల్వీగారి అధ్యక్షతక్రింద జరగుచున్నది. సుప్రసిద్ధ నిర్మాతయగు పృథ్వీరాజ్ కూడా పాల్గొనుచున్నాడు. వివిధ ప్రాంతములనుండి సౌహార్ద ప్రతినిధులు విచ్చేసినారు. ఆంధ్రదేశమునుండి 1. డా॥ పి. రాజారావు, 2. కోగంటి గోపాలకృష్ణయ్య, 3. షేక్ బాజీగార్లు కూడా వచ్చినారు. వీరి ప్రదర్శనముకూడా ఏర్పాటుచేయబడు అయినది.

త్యాగరాజ మహోత్సవములు

శ్రీ త్యాగరాజ ఆరాధనమహోత్సవములు 1, 2, 3, 4 తేదీలు ఒంగోలు గ్రామములో స్థాపించిన శ్రీ త్యాగరాజ మందిరములో జరిగినవి. యం. యస్. బాలసుబ్రహ్మణ్య శర్మ ఆను 12 మం॥ బాలురచే పాటకచ్చేరీ సందర్భములో శ్రీ నుండ్లూపల్లి ఆదినారాయణగారు సువర్ణ పతకముతో బహూకరించిరి. 1 తేదీ చీరాల వాస్తవ్యులు శ్రీ చీరాల వెంకట్రావుగారి పుత్రరత్నముతోనూ, 2 వ తేదీ తిమ్మసముద్రము వాస్తవ్యులు శ్రీ గోరంట్ల పెద్దిరయ్యదొరగారి పుత్రరత్నముతోనూ 4 రోజులు ఉత్సవములు అతి వైభవముగా జరిగెను.

గోదావరి జిల్లాల స్టోర్సు మహాజన సభ

రాజమహేంద్రవరము, జనవరి 4: తూర్పు పశ్చిమగోదావరిజిల్లాల ప్రైమరీ స్టోర్సు మహాజనసభ నిన్న గోదావరి సెంట్రలు కో ఆపరేటివ్‌స్టోర్సు ఆవరణలో శ్రీ రాజభండి సుబ్బారావు ఎం. ఏ. యల్. టి. గారి అధ్యక్షతక్రింద సమావేశమయ్యెను సహకార ఉద్యమమును గురించియు, స్టోర్సు ఉద్యమమును గురించియు అధ్యక్షులు ముచ్చటించిరి.

ప్రాథమికస్టోర్సు సెంట్రలు స్టోర్సుకు గల సంబంధబాంధవ్యమును గురించి తీర్మానములు గావింపబడెను. స్టోర్సులో కూర్చుని సరుకు అమ్మెడివారికి మూడు నెలలు ట్రయినింగు యిచ్చుటకును, అట్టి ట్రయినింగు నిమిత్తము సెంట్రలుస్టోర్సు వారియాజమాన్యమున సంవత్సరమంతయు ఒక ట్రయినింగు ఇన్‌స్టిట్యూటు నడుపుటకును సభవారు తీర్మానించిరి.

గోదావరి సెంట్రలు కో ఆపరేటివ్ స్టోర్సు మహాజనసభ నిన్న రాజమహేంద్రవరములో జరిగెను. కార్యదర్శి శ్రీ డి. సుందరంగారు 1943 - 1944 నివేదికను చదువ సభవారు ఆమోదించిరి. కార్యదర్శి సుందరంగారి సేవను సభవారు కొనియాడుచు యింకొక సంవత్సరము స్టోర్సులో పనిచేయుటకు అవకాశమిమ్మని దొరకనువారిని కోరుచు సభవారు తీర్మానించిరి.

గౌతమ వ్యాయామ కళాశాల

రాజమహేంద్రవరము, జనవరి 4: ఈ మధ్య బెజవాడలో జరిగిన అఖిలభారత ఆయుర్వేద మహాసభ సందర్భమున యోగ, వ్యాయామ ప్రదర్శనములు ఏర్పాటు చేయబడెను. శ్రీ చిలుకూరి వెంకటరావుగారి యాజమాన్యమున రాజమహేంద్రవర గౌతమ వ్యాయామ కళాశాల బాలబాలికలీ వుత్సవములో పాల్గొనిరి. కర్ర, కత్తి, సాములలో, కూలమును త్రిప్పుటలో, వ్యాయామ, యోగాభ్యాసములలో గౌతమకళాశాలవారు ప్రేక్షకుల ఆమోదమును పొందిరి. శ్రీ బేకపూడి శరభయ్యగారు గౌతమ వ్యాయామ కళాశాలవారి పనికి సంతసించి ఆ కళాశాలకు పెండిటీడ్లు, పెడికత్తి బహుమతిగా నిచ్చెద మని చెప్పిరి. తదితరులు యీ కళాశాల బాలబాలికలకు 23 మెడల్సును, బహుమతిగా నిచ్చిరి. గౌతమ వ్యాయామ కళాశాల స్థాపకులగు శ్రీ చిలుకూరి వెంకట్రావుగారి సేవను యెల్లరు కొనియాడిరి.

(స్వ. వి.)

హరికథా కాలక్షేపము

రాజమండ్రి, జనవరి 4: శ్రీ లక్ష్మీగణపతి త్యాగరాజ భక్తసమాజమువారి యాజమాన్యమున త్యాగరాజ ఉత్సవములు నిన్నటినుండి తిరుపతిరాయ కాంగ్రెసు భవనములో, జరుగుచున్నవి. ఉదయము శ్రీ స్వామివారి వూరేగింపు వుత్సవము జరిగెను. సాయంకాలము శ్రీమతి ఏలూరి అమ్మళిబాయిగారు సీతాకల్యాణము ను హరికథారూపమున చక్కగా తెల్పిరి.

పభాప్రారంభమున సమాజ అధ్యక్షులగు శ్రీ అరవ ఆదినారాయణమూర్తిగారు త్యాగరాజు భక్తిని కొనియాడి ముచ్చటించిరి.

ఇంట్లో బాదుగలు

మదనపల్లి, జనవరి 4: మదనపల్లిలో విపరీతముగ పెరిగిపోతూ వున్న యీ బాదుగలను అరికట్టవలయు విషయంలో స్థానిక డిప్యూటీ కలెక్టరు ఎతిరాజులు నాయుడుగారిని సందర్శించగ ఎక్కువ బాదుగలను యిస్తూవుండేవారు అర్జీలు పెట్టుకొన్నట్లయితే న్యాయ విచారణచేసి అట్టి విధానాన్ని తొలగిస్తానని చెప్పిరి.

సినిమా ప్రకటన కొరకు ఎప్పుడు చేసే కర్ణకఠోరమైన తప్పెట్ల శబ్దాన్ని నివారించడాన్ని గూర్చి ఆలోచిస్తానని కూడా చెప్పిరి.

శ్రీదోమా వెంకటస్వామి గుప్తగారి అష్టావధానం

మదరాసు, జనవరి 8: శ్రీ దోమా వెంకటస్వామి గుప్తగారు నిన్న సాయంకాలం దక్షిణ ఇండియా వైశ్య సంఘమునందు అష్టావధానం జరిపిరి. శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించిరి. ఆరుగంపిల్లె, జలగం సుబ్రహ్మణ్యం నాయుడు, కె. సూర్యనారాయణగార్లు మున్నగువారు ప్రశ్నకులుగా నుండిరి. 5 గంటలనుండి 8 గం॥ వరకు శ్రీ గుప్తగారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పుచు సమస్యలు పూరించుచు అష్టావధానమును పద్యములు చదివిరి. తరువాత కార్యదర్శి సంఘం తరఫున రూ 116 లున్నా, సి. శేషయ్యశెట్టిగారిచ్చిన బంగారుపతకము నొసంగిరి. సభకు హాజరయిన కొందరు అప్పటికప్పుడు రూ 16 వసూలుచేసి యిచ్చిరి. అధ్యక్షులకు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

మద్రాస్ అండ్ సదరన్‌మహారాటా రైల్వే.
నోటీసు (నెం. 2.)

బెంగాలులో కొన్ని స్టేషనులనుండి మద్రాసుకు, మద్రాసుకుండి బెంగాలులో కొన్ని స్టేషనులకు రవాణాచేయబడు
గోనెలు అనగా గోనెసంచులు, హెస్సియిన్‌గుడ్డ, హెస్సియిన్ కాన్వాసు (సాదా, రంగువేయనిది) నార ట్వయిను.
పాతగోనెలు, తారుపూసినవి, పూయనివి, దిగుమతిచేయబడిన బట్టలతోళ్లయొక్క లోపలిరాపర్లు.
యీయము లేక ఉక్కు డివిజనులు ఏ అండ్ బి.
వగైరాలకు ప్రస్తుతము అమలులోవున్న స్పెషల్ రేట్లు 15—1—1945 జనవరినుండి హెచ్చింపబడును. పూర్తి వివరములు దిగువ సంతకముచేసినవారికి వ్రాసి తెలిసికొనవచ్చును.
మద్రాసు, 3—1—1945
టి. స్టీఫెన్సన్,
చీఫ్ కమర్షియల్ మేనేజరు.

దొంగవర్తక వినాశనానికి
అతడు సహాయపడుతున్నాడు
దేశీయ యుద్ధరంగ ప్రచారణ
AAA 13848

కొహ్లు! కొహ్లు!! కొహ్లు!!!

ఎక్స్పెల్లర్లకు బదులు



బోరియా, సార్సా, నువ్వులు మొదలైన ఏరకం నూనె విత్తులనుండి అయినను 12గంటలలో 8½ మణుగులు నూనె తీయును. ఎలెక్ట్రిక్ మోటార్ నుండిగాని ఆయిల్ ఇంజను నుండిగాని 10 హెచ్. పి. తో పనిచేయును. కొయ్య గానుగులతో తయారైన నూనెవగైరాలంకంటె దీనితో తయారైననూనెలు ఎక్కువ మేలురకంగావుండును. మా కొహ్లు యంత్రములు ఇండియాలో అనేకవోట్ల పనిచేయుచున్నవి. పూర్తివివరములకు వ్రాయుడు.

GURU NANAK KOHLU FACTORY,
QUEENS ROAD, AMRITSAR. (PUNJAB).

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డ్ నెం. 61228 — రిజిస్టర్డ్ నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పౌను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేతాలూకు యేస్టేషనుల మధ్యనైనను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే స్టేషనులకుండి యితర రైల్వేల స్టేషనులకును, యితర రైల్వేల స్టేషనులనుండి ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేస్టేషనులకును దిగువ తెలిపిన సరకుల రవాణాలకు ప్రస్తుతము అమలులోనున్న స్పెషల్ రేట్లు 1945 జనవరి 15-వ తేదీ మొదలు హెచ్చింపబడును.

1. బట్టలు, నూలు, పున్ని, ఆర్టిఫిషియల్ సిల్కు (నెం. 23 యిండియన్ రైల్వే కాన్ఫరెన్సు అసోసియేషన్ సర్క్యులర్ నెం. 888-వ లోని పేజీలో వివరించిన ప్రకారము.)

2. ముడిప్రత్తి, పూర్తిగా ప్రెస్సింగ్ చేసినది.

దిగువ సంతకము చేసినవారికుండి పూర్తి వివరములు తెలిసికొనవచ్చును.

పార్కుటౌన్, మద్రాసు, 30—12—44.

టి. స్టీఫెన్సన్,
చీఫ్ కమర్షియల్ మేనేజరు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నోటీసు

ఇండియా గవర్నమెంటు (రక్షణ శాఖ) వారిచే ప్రకటింపబడిన దిగువ నోటిఫికేషన్ రైల్వే ప్రయాణీకుల దృష్టికి తెచ్చుచున్నాము.

నెం. 5-డిసి. (80)/44. 1939 ఇండియా రక్షణచట్టము (XXXV of 1939) 2-వ సెక్షనువల్ల యిచ్చబడిన అధికారము పురస్కరించుకొని, యిండియా రక్షణ నిబంధనలలో దిగువ తెలిపిన సవరణగూడ చేయబడునని సెంట్రల్ గవర్నమెంటువారు డైరెక్టు చేయుచున్నారు.

సదరు రూల్సులో 85-బి రూలు తరువాత, దిగువ రూలు చేర్చబడును. అనగా

85 C. (1) ఏప్రయాణీకుడుగూడ ఏపెట్టెయొక్క, యింజనుయొక్క, పైభాగమునగాని, పెట్లవద్దగాని, ఫుట్‌బోర్డువద్దగాని, లేదా ప్రయాణీకుల వాడుకకు ఉద్దేశింపబడని బ్రేయినుయొక్క మరి యేయితర భాగమునగాని ప్రయాణము చేయగూడదు.

(2) సబ్ రూలు (1) నిబంధనలను యెవరైనను అతిక్రమించినట్లయితే, అతనిని యే రైల్వే నౌకరియైనను, పోలీసు ఆఫీసరైనా, రైల్వేనుండి తొలగించవచ్చును. మరియు ఆరు నెలల వరకు శిక్షగాని, జుల్మానాగాని, లేదా రెండుగాని అతనికి విధింపబడవచ్చును.

బ్రేయినులమీద అక్రమప్రయాణ నిషేధము.

టి. స్టీఫెన్సన్,
చీఫ్ కమర్షియల్ మేనేజరు.



నెం. 1 & 7 హల్లరు జల్లెళ్లు
SYBACO
(సైబాకో)

బొంబాయిలో తయారింపబడినవి. స్పెషల్ టెంపర్ యిచ్చిన మేలైన తగరములో చేయబడినవి. బాలకాలం పనిచేయును. ఒకసారి వరిశీంపుడు. రైసుమిల్లు స్టోరు లన్నిటిలోను దొరకును. లేనియెడల ఈక్రింది అడ్రసుకు వ్రాయుడు:—

INDUSTRIES & TRADES CORPORATION,
Manufacturers & Representatives,
109, MINT ST., MADRAS.

సురజీమల్స్ వజ్రములు
313, ఎస్ప్లనేడ్, మదరాసు.

నందికొట్కూరు తాలూకా ప్రాజెక్టులు

సంధ్యాలసభ తీర్మానాలు

నంద్యాల, జనవరి 4: నందికొట్కూరు తాలూకా ప్రాజెక్టుల మహాసభ శ్రీయుతి గాడిచెర్ల హరిసర్వోత్తమరావు యం. ఏ. గారి అస్వస్థతవలన మొన్నటి రాత్రి ఆళ్ళగడ్డ గ్రామమున జరిగింది. శ్రీయుతులు కొట్రగడ్డ నారాయణరావు యం. యల్. ఏ. గారు మహాసభను ప్రారంభించిరి. తాలూకా అన్ని ప్రాంతములనుండి ప్రతినిధులు, ప్రేక్షకులు హాజరైరి.

జాతీయ గీతముల అనంతరము శ్రీయుత నారాయణరావుగారు మహాసభను ప్రారంభించుచూ, త్రస్తులను దేశమ దళితులను పరిస్థితిని వివరించి, అద్దాల కెట్లు బాపనగునదియు, చిరిగాప్రాజెక్టుల నిర్మాణము మూలమున రైతుల ఆర్థికస్థితి యెట్లు పెంపొందునియు దెలియపర్చిరి.

శ్రీయుత నారి సర్వోత్తమరావుగారు తమ అస్వస్థతోపన్యాసమున, నందికొట్కూరు తాలూకాయందు నిర్మింపనున్న ప్రాజెక్టుల వివరములను దెలియపర్చిరి. వెంటనే వెలుగోడు ప్రాజెక్టు నిర్మించనున్నదియు, తత్ఫలితముగా 46 వేల ఎకరములు మిరపకాయకు, 15 వేల ఎకరములు రెండవ కాయకు తడిపంటలు నందికొట్కూరు, శిరువెళ్ళ తాలూకాలలో పండించ వీలున్నదనియు, యుద్ధానంతర పునర్నిర్మాణ సంఘమువారు యీ జిల్లాయందలి వెలుగోడు మున్నగు ప్రాజెక్టుల గమనించనందులకు విచారించిరి.

అవి నిర్మింపబడువరకును రైతులెల్లరు సంఘములద్వారా నిరంతర ఆందోళన సాగించవలసినదిగా కోరిరి. యీ విషయములందు యువకులు ముందునిల్చి కృషిచేయుచుండుటను మిక్కిలి శ్లాఘించి, అందరును, రాజకీయ విభేదములు పాటించక పాటుపడవలసినదిగా కోరిరి.

నందికొట్కూరు తాలూకా యందలి వివిధ ప్రాజెక్టుల వివరములను శ్రీయుల్లూరు స్వామిరెడ్డిగారు, అనంతరము సభికులకు దెలియపర్చిరి. త్వరలో వెలుగోడున దు జరుగనున్న జిల్లా రైతుమహాసభ గూర్చియు, యితర విషయములను గూర్చియు జిల్లా రైతుసంఘాధ్యక్షులను శ్రీ సి. పుల్లారెడ్డిగారు పునస్సంధించిరి.

సంగమేశ్వరము, వెలుగోడు మున్నగు ప్రాజెక్టులను త్వరలో నిర్మించవలసినదిగా నున్ను, జాతీయనాయకులను విడుదల చేయవలసినదిగానున్ను, ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానములు గావించినారు.

కీ॥ శే॥ తాళ్లూరి విజయ రామయ్యగారు

రాజమహేంద్రవరము, జనవరి 7: మా పట్టణ న్యాయవాదులలో నొకరగు శ్రీ తాళ్లూరి విజయరామయ్య బి. ఏ. బి. ఎల్. గారు నిన్న ఉదయము చనిపోయిరని తెలుపుట కెంతయు విచారించుచున్నాను. ఒక సంవత్సరమునుండి వీరు గుండెజబ్బువలన బాధపడుచున్నారు. చనిపోవునప్పటికి వీరివయస్సు 44 సంవత్సరములు. కీ॥ శే॥ విజయరామయ్యగారు సుసంస్కృత ఆంధ్రభాషలలో మంచి పాండిత్యము గలవారు. (స్వ. వి.)

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 8:

వేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) ప్రొత్తరకం పెషిలోపప్పు డిటో ఆకిసువెం 64-4-0 65-0-0 వేరుపెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి టెక్కు రకం 167-0-0 ఎక్సుపెల్లర్ (పేల్సు బాక్సు తోనే) స్థానికము. పెంకాయ నూనె 38 పౌనగం డబ్బా 1-కి 20-12-9 కొబ్బరి కాయలు (ఏలేశ్వరకం) 1100-కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగంది 202-0-0. పంచదార: కాన్పురు 51-0-9 51-11-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి (దిల్లరధర) 51-0-0 పెట్లా బంగారు తులం 74-12-0. నీమవెండి తులము 100-కి (రెడి) 130-0-0 తులం వెండి 1-కి 1-5-0. పేల్సుటాక్సు ప్రత్యేకం.

నూలుధరలు

మదురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-0-3. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 10-0-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-8-6. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 26-7-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 13-1-3. 40 నెం. కామదేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కొబారి మొదటరకం (5 పౌ) 19-8-6. 60 నెం కాచ్చిన్ (5 పౌ) 19-8-6. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 26-7-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 35-1-0.

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, జనవరి 8:

జరిలా ప్రత్తి మార్చి	446/0 మే 457/8
వెండి హాజరు	126-12-0
,, పెటిల్మెంటు వాయిదా	126-12-0
బంగారు హాజరు	73-2-0
,, పెటిల్మెంటు వాయిదా	73-2-0
సవరను	50-8-0

శ్రీ మాలే వెంకట నారాయణ అప్పీలు

హైకోర్టులో 9 మాసాలకు శిక్ష తగ్గింపు

చెన్నపురి, జనవరి 8: ఏలూరు వాస్తవ్యులు శ్రీ మాలే వెంకటనారాయణగారు భారతనిక్రింద నేరం చేశారని అభిప్రాయపడుతూ శిక్షనుమటుకు ఏడాదికంటె న్యూ॥ హాఫెల్ గారు 9 మాసాలకు తగ్గించారు.

12.4.44 తేదీన శ్రీ మాలే వెంకట నారాయణగారి యిల్లు సోదా చెయ్యగా "అహింసా విప్లవ"-ఆంధ్రాస్త్రీ సత్యాగ్రహ సంఘం, 'క్విట్-ఇండియా' 'వెయ్యి ఇండియా-లేదా చావండి' 'మీ నాయకులయందు నమ్మకం ఉంటే యుద్ధపత్రాలు కొనక డీ అనే అర్థం కలిగి యుద్ధయత్నాలను నిరోధించే విధ్వంసకర పత్రాలు 66 దొరికాయని పోలీసులు శ్రీ మాలే వెంకట నారాయణగారిపై ఆకాగితాలు దాచ ప్రయత్నించి ఆయనకు సాయపడిందనీ ఆయనభార్య రాఘవమ్మపై కేసు పెట్టారు. ఏలూరు బోడివిజనల్ మేజస్ట్రేటు ఆయనకు ఏడాదిశిక్షనీ ఆమెను నిర్దోషిగా వదిలేశారు. దానిపై ఆయన జిల్లా సెషన్సుకోర్టుకు అప్పీలు చెయ్యగా వారు శిక్షను భాయంచేసి శిక్ష మరేమీ హెచ్చు కాదన్నారు. దానిపై ముద్దాయి హైకోర్టుకు దరఖాస్తు చేశారు. దానిఫలితంగా పైవిధంగా శిక్షతగ్గింది.

శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యంగారు పిటిషనరు తరఫున వాదించారు.

హత్యసందర్భమున అరెస్టు

మదనపల్లి, జనవరి 4: పుంగనూరు తాలూకా నడిమగడదేశ్రామంలో వీరప్పగారి వెంకటప్ప హత్య సందర్భంలో పుంగనూరు పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు ఆర్. ఎస్. బి. సింగుగారు బోడెపాపిగాడు అను నకినని అరెస్టు చేసినట్లు యిక్కడ తెలియుచున్నది. (స్వ. వి.)

శ్రీ వింజమూరి అనంతాచార్యులు గారి వార్ధాప్రయాణం

గుంటూరు జనవరి 6: శ్రీ వింజమూరి అనంతాచార్లు, వకీలు, నిన్న వార్ధాకు వెళ్లారు. వారు వార్ధాలో గ్రామపునర్నిర్మాణ కార్యక్రమములో శిక్షపొందెదరు.

ఋధార్తుని మరణము

మదరాసు, జనవరి 7: 50 సం॥ వృద్ధుడు తెలివితప్పియుండగా, గురువారం నాడు జనరలు ఆస్పత్రిలో చేర్చబడెను. తిండిలేక జబ్బుపడెనని డాక్టరులు చెప్పిరి. నిన్నరాత్రి 1-30 గం. అతను చనిపోయెను.

గ్రామసేవా శిక్షణ శిబిరము

వార్ధా, జనవరి 8: జనవరి 11వ తేదీన యిచ్చట ప్రారంభింపబడు గ్రామసేవా శిక్షణ శిబిరములో శిక్షణ పొందుటకు బెంగాలు, బొంబాయి రాష్ట్రములనుండియు, గుజరాటు నుండియు దాదాపు డజెనుమంది వాలంటీర్లు వచ్చియున్నారు. పదకొండవ తేదీలోపుగా యింకా 140 మంది వస్తారని అనుకొనుచున్నారు. వీరందరికీ బసలు ఏర్పాటుచేయ సన్నాహములు పూర్తికావచ్చుచున్నవి. సేవాగ్రామములో ఉత్సాహం ప్రబలియున్నది.

ఇటీవల జబ్బల్‌పూర్ చెరసాలనుండి విడుదలకాబడిన అ. భా. గ్రామపరిశ్రమల సంఘ కార్యదర్శి ప్రా॥ కుమారప్పగారు గురువారము ఉదయము యిచ్చటికి వచ్చెదరు. డా॥ కుమారప్పగారి ఆరోగ్యము సరిగా నుండుటలేదు. (అ. ప్రె.)

సప్రూ సంఘ ప్రశ్నావళి

అలహాబాదు, జనవరి 7: ఢిల్లీలో డిసెంబరు 29, 30, 31 తారీఖుల్లో సమావేశమైనప్పుడు సప్రూ సంఘంవారు ప్రశ్నావళి సిద్ధపరచియున్నారు. ఇపుడా ప్రశ్నావళిని నానాసంస్థల ప్రతినిధులకు సుమారు 200 మందికిన్ని నానారాష్ట్రాల్లోనూ ఉన్న ప్రముఖులందరికిన్ని ఈ ప్రశ్నావళి పంపుతున్నారు. 47 గురు ముస్లిములకు, 20 మంది భారతీయ క్రైస్తవులకు, 5 గురు యూరపియన్లకు, 5 గురు పార్సీలకు, 15 గురు హరిజనులకు, 6 గురు సిక్కులకు, 22 మందికి సిక్కులకు ప్రశ్నావళి పంపుతున్నారు. వీరికికాక బొంబాయి రాజధానిలో 32 కి, మద్రాసు 19 కి, బెంగాల్ 15 కి, సంయుక్తరాష్ట్రాలు 27 కి, బీహారు 10 కి, పంజాబ్ 13 కి, వాయవ్యరాష్ట్రాలు 5 కి, ఢిల్లీ 9 కి పంపుతున్నారు.

వీరందరికీ ప్రశ్నావళి చేర్చి పంపుతూ ఇలా ఉత్తరం వ్రాశారు. ఆయా ప్రశ్నలన్నింటికి వ్రాతమూలకంగా సమాధానం వ్రాయవలసినది కిలైంతే సంక్షిప్తంగా ఫిబ్రవరి 7 తారీఖులోగా జవాబు పంపవలసిందని వ్రాశారు.

గాంధీగారితో దేశాయి గారి మంతనాలు

రాజకీయ పరిష్కారానికి ఉపాయమా?

నాగ్పూరు, జనవరి 7: వైస్రాయితో ఏమి మట్లాడింది రాజకీయప్రతిష్ఠంభనకు పోగొట్టడానికి తాను ఉపాయం సూచించినదీ అంతా పూసగుచ్చినట్లు భూలాభాయి దేశాయిగారు సేవాగ్రామంలో గాంధీగారితో చెప్పారని హిందూదేశ పత్రిక వార్ధా ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ఏడు రాష్ట్రాల్లో కాంగ్రెసు రాజ్యమేలకుండా ఉన్నందువలన, ఇప్పటి ప్రతిష్టంభనకలను దేశాభివృద్ధికి అంతరాయం ఏర్పడుతోందని దేశాయిగారు మహాత్మునికి విన్నవించి ఇలా సూచించారట.

గాంధీగారు తలచుకున్న జాతీయ ప్రభుత్వం, వైస్రాయి చెప్పినట్లు కేంద్రానికి ఉపన్యాసం పురస్కరించుకొని మధ్యమార్గం ఒకటి తొక్కవచ్చునని దేశాయిగారి అభిప్రాయమట ఇపుడు బ్రిటనులో ఉన్నట్లుగా కలగాపులగపు ప్రభుత్వం ఏర్పరచవచ్చుననీ వెనక 1937 లో కాంగ్రెసు పదవీస్వీకరణానికి ముందు సంప్రదాయ వ్యవహారం ఏర్పరచినట్లుగానే ఇపుడూ చేయవచ్చుననీ దేశాయిగారు గాంధీగారితో చెప్పగా ఆయన చెప్పిందంతా సావధానంగా విన్నారట. మహాత్ముడు స్వంత అభిప్రాయం మేమిటో తెలుపుతూ దేశాయిగారికి ఉత్తరం వ్రాస్తే వ్రాయవచ్చును.

స్థానిక సంస్థలు ఎన్నికలు

కాంగ్రెసు వాదులకు సరోజినీ నాయుడు సలహా

కలకత్తా, జనవరి 7: స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్‌వారు పోటీచేయడం విషయమై శ్రీమతి సరోజినీనాయుడుగారు యు. ప్రె. విలేఖతో ఇట్లా అన్నారు: రాష్ట్రీయ జిల్లా కాంగ్రెసు సంఘాలపై నిషేధం ఉన్న ఈ స్థితిలో ఆ నిషేధం తొలగిన సంఘాలకన్నా కాంగ్రెస్ పేర స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనడంవలన బలుకాదని నా అభిప్రాయం. కాంగ్రెస్‌వాది ఎవరైనా ఎన్నికలలో పాల్గొన దలిచేటట్లయితే అతడు వ్యక్తిగతంగా ఆ పనిచేయడానికి ఆక్షేపణ ఏమీ లేదు.

చిమూర్ అష్టికేసులు

నాగపూర్, జనవరి 6: ప్రస్తుతం చిమూర్ అష్టికేసులు మధ్యరాష్ట్రాల ప్రభుత్వంవారు పరిశీలిస్తున్నారనీ, వారికి మూలీగారి ఉత్తరాన్ని పంపుతున్నామనీ అవసరమైతే సమయంవచ్చినపుడు డా॥ మూంజీగారి రాయబారాన్ని వైస్రాయి విశేష ఔదార్యంగా స్వీకరించవచ్చుననీ, వైసరాయి కార్యదర్శి ధారన్ గారు మూంజీగారి ఉత్తరానికి సమాధానంగా వ్రాశారు.

రంగు మార్చు మాచి కొనండి

బట్ట చిరిగినవెంటనే మంచి దారము వుపయోగించి కుట్టిన యెడల, ముందు ముందు ఎక్కువ కుట్లు అవసరముండవు. ఇటాన్ దారముతో కుట్టిన కుట్లు గట్టిగా సుందరంగా వస్త్రము దీర్ఘకాలము మన్నగలదు. ఒకసారి వాడిన ఇటాన్ దారములనే ఎల్లప్పుడు వాడుదురు.

ఇటాన్ దారములు
ఆరుప్పురి కుట్టు — అధిక
దారములు
వీటిని తయారు చేయువారు:
ది ఇటాన్ మెర్సరైజింగ్ & థ్రెడింగ్ కంపెనీ, లిమిటెడ్, బైకుల్లా, బొంబాయి. 8.
KM.15

తక్కువ ధరలలో మంచి కాఫీ కోరువారికి



అనివార్యమైన బుకింగు ప్రతిబంధకములవల్ల, డీలర్లకు క్రమముతప్పుండ నష్టయి చేయలేకున్నాం. అయితే సౌకర్యమైనన్నూరు, మావేజంట్లకు నష్టయి చేసిన తదుపరములో, వేయించినగింజలు వారికి ధారాళముగా పంపబడుచున్నవి.

స్టేన్స్ యెరుపులేబిలు శుద్ధమైన కాఫీ.
స్టేన్స్ వేయించిన గింజలు.

ఎరుపులేబిలు కాఫీ:—రుచిగా కలిపిన శుద్ధమైన కాఫీ. ప్రతి యింటిలోను తక్కువ ఖరీదులో ప్రజాదరణపొందిన రకము. 8, 7, 14, 20 పౌ॥ల టిన్నులలో ప్యాకింగు చేయబడినవి.

వేయించిన గింజలు—ఇవి మంచి పైరుల నుండి ఏరి, జాగ్రతగా వేయించబడినవి.

Stanes
RED LABEL PURE COFFEE

సౌత్ ఇండియా, కోయంబత్తూరులో, టి. స్టేన్సు అండ్ కంపెనీ లిమిటెడ్‌వారి ప్రాడక్టు.
మద్రాసు యేజంట్లు:—మెసర్సు విశ్వం బ్రదర్సు, 12-13, చైనాబజారు, మదరాసు.
బ్రాంచి యేజంట్లు:-మెసర్సు అన్నాగం అండ్ కో., రాజాసేషగిరిరావు గారి లైన్సు, రెప్పాకుంపోస్టు, తిరుచినాపల్లి.
కుంభకోణం యేజంట్లు:—ఎం. అలగప్పన్, మర్కంటైల్ యేజంట్సు, రైల్వేస్టేషన్ హనుమాన్ కోయిల్ రోడు, కుంభకోణము.

సంక్రాంతి ప్రదర్శనము

KARDAR PRODUCTIONS

కర్దార్సు సంగీత హాస్యచిత్రం

సంజోగ్
(హిందీ)

హాస్యచక్రవర్తియైన
చార్లీ, మరియు మిస్ మెహతాబ్, వస్తి, ఉల్లాస్
మొదలైన తదితర నటీనట వర్గము పాల్గొన్న చిత్రము.

12—1—45 నుండి

బెజవాడ ... ... సరస్వతీ పిక్చర్ ప్యాలెస్

దిగువ కేంద్రములలో విడుదలకై నిరీక్షింపుడు

రాయల్ పిక్చర్ ప్యాలెస్ ... ... బల్లారి
వెల్లింగ్టన్ ... ... మద్రాసు
సరస్వతి ... ... గుంటూరు

డిస్ట్రిబ్యూటర్లు:
కపూర్ చంద్ అండ్ కో,
బెంగుళూరు సిటీ.

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras